నేటి దినపత్రిక
# సూర్య
శనివారం 3 ఫిబ్రవరి 2024 పేజీలు 12
ప్రకాశం
బాపట్ల

# ఒకవైపు ఫ్లెక్సీ పోరు మరోవైపు ఇన్‌ఛార్జిల మార్పు

ఒంగోలులో ఫ్లెక్సీలు చించివేత.. ఎవరికి స్థానచలనం కలిగిద్దో అని ఆందోళన.. ముగ్గురు సిట్టింగ్‌లకు, సీనియర్‌లకు షాక్.. ఒంగోలు ఎంపిపై సందిగ్ధత.. బాలినేనికి ఒంగోలు దక్కుతుందా లేదా అనే అనుమానం నడుమ వైకాపా కేంద్ర కార్యాలయం విడుదల చేసిన ఆరో జాబితాలో ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని ఇద్దరు సిట్టింగ్ ఎమ్మెల్యేలకు స్థానచలనం కల్పించి దాదాపుగా పార్లమెంట్ పరిధిలో అన్ని నియోజకవర్గాలలో మార్పులను వైకాపా అధిష్టానం పూర్తి చేసింది.

- ప్రకాశం జిల్లాలో దాదాపుగా పూర్తయిన ఇన్‌ఛార్జిల మార్పు
- ఒంగోలు అసెంబ్లీపై సందిగ్ధత
- జిల్లాలో ఏడు నియోజకవర్గాలలో ఇన్‌ఛార్జిలను మార్చిన వైకాపా
- నాలుగు చోట్ల ఇతర ప్రాంతాల ఎమ్మెల్యేలకు చోటు
- ఒకచోట మాజీ ఎమ్మెల్యే, రెండు స్థానాల్లో కొత్తవాళ్లకు అవకాశం
- బుర్రా, మద్దిశెట్టి, సుధాకర్‌బాబులకు మొండిచేయి
- మరోసారి జిల్లా అధ్యక్షులు జంకెకు చేదు అనుభవం
- ఒంగోలులో చెవిరెడ్డి ఫ్లెక్సీలు చించివేత
- బాలినేని, చెవిరెడ్డి మధ్య పెరిగిన అగాధం
- మా నాయకుడు బాలినేని అంటున్న మంత్రి నాగార్జున

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

ప్రకాశం జిల్లా పరిధిలోని 8 నియోజకవర్గాలలో మార్పులకు వైకాపా శ్రీకారం చుట్టినట్టు స్పష్టమవుతుంది. శుక్రవారం విడుదల చేసిన రెండు పేర్లతో కలిపి జిల్లా పరిధిలోని ఏడు స్థానాలలో అభ్యర్థులను ప్రకటించింది. మిగిలిన ఒంగోలు అసెంబ్లీపై సందిగ్ధత కొనసాగుతూనే ఉంది. ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపిగా ఉన్న మాగుంట శ్రీనివాసులురెడ్డికి ఈసారి టిక్కెట్ ఇచ్చేది లేదని స్పష్టం చేసిన అధిష్టానం ఆ సీటును చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డితో భర్తీ చేయనుంది. అయితే ఇక్కడ మాగుంటకే అవకావం ఇవ్వాలని ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి ప్రయత్నాలు శుక్రవారం కూడా కొనసాగించినా అధిష్టానం పరిగణలోకి తీసుకోలేదని స్పష్టమౌతుంది. ఇప్పటి వరకు ఎస్సీ రిజర్వుడు స్థానాల నుంచి ప్రారంభమైన మార్పుతో సిట్టింగ్‌లు అందరికి స్థానచలనం కలగగా ముగ్గురికి టిక్కెట్‌ను నిరాకరించారు. యర్రగొండ పాలెంలో ఉన్న మంత్రి సురేష్‌ను కొండపికి, మంత్రి నాగార్జునను సంతనూతలపాడుకు, యర్రగొండపాలెంకు



సింగరాయకొండకు చెందిన తాటిపర్తి చంద్రశేఖర్‌ను నియమించారు. అనంతరం జరిగిన మార్పులలో దర్శిలో బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, కనిగిరి నారాయణయాదవ్‌ను నియమించడం జరిగింది. తాజాగా గిద్దలూరు సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న అన్నా రాంబాబును మార్కాపురం ఇన్‌ఛార్జిగా, మార్కాపురం ఎమ్మెల్యే కె.నాగార్జునరెడ్డిని గిద్దలూరు ఇన్‌చార్జ్‌గా మిగతా 3లో

## 'జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్' అమలుకు చర్యలేవి: ఎంపి మాగుంట

**సూర్యప్రతినిధి, ఒంగోలు**



జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ అమలుకు తీసుకుంటున్న చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. దేశం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కేంద్రం అమలు చేయుచున్న 'జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్' విశిష్ట లక్షణాలు, లక్ష్య సాధన, పురోగతి, నిధుల కేటాయింపు, పురోగతి సమీక్షా గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సహాయక మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్‌పవార్ వివరణ ఇచ్చారు. పిల్లల, ప్రసూతి మరణాల తగ్గింపు, సంక్రమించే వ్యాధుల నివారణ, నియంత్రణ, సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ, జనాభా స్థిరీకరణ, ఆరోగ్యకర జీవనశైలి, ఆహార పోషణ, సంరక్షణ చేయడం ఈ 'జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్' ప్రధాన లక్ష్యాలని, వీటిని సాధించుటకు ప్రభుత్వం పలు ఆరోగ్య కార్యక్రమాలను అమలు చేయనున్నట్లు తెలిపారు. గత మూడు సంవత్సరాలలో ఈ పథకాల అమలు వలన దేశంలో మరణాలు, వ్యాధులు రేటు గణనీయంగా తగ్గిందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి ఈ పథకం క్రింద 2020-21లో రూ. 1,098 కోట్లు, 2021-22లో రూ. 1,199 కోట్లు, 2022-23లో రూ. 1,489 కోట్లు నిధులు ఖర్చుచేయడం జరిగిందని కేంద్ర మంత్రి తెలియజేశారు.

# నిత్యం ప్రజల్లో ఉండాలి

- ప్రజా సమస్యలపై పోరాటం చేయాలి
- వైకాపా అరాచకాలను ప్రజలకు వివరించాలి
- దొంగ ఓట్లను గుర్తించాలి, కొత్త ఓట్లను చేర్చాలి
- ఒంగోలు నియోజకవర్గ క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లతో దామచర్ల జనార్ధన్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నిత్యం ప్రజల్లో ఉండాలి, ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఒంగోలు నియోజకవర్గ క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలతో ఇంటిగ్రేటెడ్ ట్రేనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్తపట్నం, ఒంగోలు నగర, మండల ఇంచార్జిలతో బాబు షిరిడి భవిష్యత్తు గ్యారెంటీ బాండ్స్ త్వరగా పూర్తి చేయటం, టెలిగ్రామ్ బాట్ ఇన్‌స్టాలేషన్, కొత్తగా వచ్చిన ఓటర్ లిస్ట్ ఒక్కసారి ఓటర్ వెరిఫికేషన్ పూర్తి చేసుకోవడం, 60 ఓట్లకు ఒకరిని కుటుంబ సాధికార సభ్యులుగా నియమించుకోవడం వంటి అంశాలు మీద దామచర్ల దిశా నిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ ప్రతిఒక్క ఇంచార్జి కూడా వున్న టెక్నాలజీ అందిపుచ్చుకొని ముందుకు పోవాలని సూచించారు. ప్రతి ఒక్క ఇంచార్జి కూడా మీ పరిధిలో ఓట్ల వెరిఫికేషన్ త్వరగా పూర్తి



చేసుకొని దొంగ ఓట్లును గుర్తించాలన్నారు. కొత్త ఓటర్లను చేర్పించడం త్వరగా చేయాలని సూచించారు. అదే విధంగా

మిగతా 3లో



## అక్రమ కేసులు, అరెస్టులతో ఏలూరి ప్రతిష్టను దెబ్బతీయలేరు

- మచ్చలేని స్వచ్ఛమైన నాయకుడు మా సాంబన్న
- దొంగే దొంగ అన్న చందంగా అధికార పార్టీ నేత ఆరోపణలు
- బహిరంగ వసూళ్లకు పాల్పడుతుందెవరో అందరికీ తెలుసు
- కర్రలు, కారంపొడితో వచ్చిన వ్యక్తి ఎక్కడ?
- విలేకరుల సమావేశంలో పర్చూరు మండల పార్టీ అధ్యక్షులు షేక్ షంషుద్దీన్

3 లో...

## నిబంధనలకు లోబడి తొలగింపులు, చేర్పులు జరగాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా

ఒంగోలు, మేజర్‌న్యూస్: గత నెలలో ప్రచురించిన తుది ఓటర్ల జాబితాలో తొలగింపులు, చేర్పులు చేసే విషయంలో ఏమాత్రం నిబంధనల ఉల్లంఘన జరగకూడదని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జాబితా నుంచి తొలగించాల్సిన పేర్లు ఈ మొత్తం జాబితాలో 0.1 శాతం కంటే ఎక్కువ ఉంటే తన అనుమతి తీసుకోవాలని ఆయన ఆదేశించారు. అదేవిధంగా చేర్పుల కోసం వచ్చే దరఖాస్తులను కూడా నిశితంగా పరిశీలించాలని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో ఫ్లైయింగ్, స్టాటిస్టిక్ బృందాల




ఏర్పాటుపై దృష్టి పెట్టాలన్నారు. ఎన్నికల విధులలో వినియోగించడం కోసం ఎంతమేరకు సిబ్బంది అవసరం, ప్రస్తుతం ఎంత మంది అందుబాటులో ఉన్నారో ఈనెల 10లోపు తన కార్యాలయానికి వివరాలను సమర్పించాలని సి.ఈ.ఓ. స్పష్టం చేశారు. స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాలను పూర్తి స్థాయిలో పరిశీలించాలని ఆయన ఆదేశించారు. అనంతరం ఈ అంశాలపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఓటర్ల జాబితాలో తొలగించాల్సిన పేర్లు 0.1 శాతానికంటే ఎక్కువగా ఉంటే తొలుత కలెక్టరేట్‌కు మిగతా 3లో

## 451 రోజులుగా నిరంతరాయంగా కొనసాగుతున్న అన్న క్యాంటీన్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: స్వర్గీయ నందమూరి తారకరామారావు శత జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పం తో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నందు నేడు 451 వ రోజు దాదాపు 350 మంది అన్న వితరణ చేశారు.

## తహసిల్దార్ బాధ్యతలు చేపట్టిన శ్రవణ్ కుమార్



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల నూతన తహసిల్దార్ గా శ్రావణ్ కుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. సార్వత్రిక ఎన్నికలలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా తహసిల్దార్ ల బదిలీలు చేపట్టిన నేపథ్యంలో బాపట్ల తహసిల్దార్ చిన్నం సుధారాణి ప్రమోషన్‌పై ఐసిడిఎస్ పిడిగా వెళ్లడంతో బాపట్ల తహసిల్దార్ గా శ్రావణ్ కుమార్ నియమించారు. బాధ్యతలు స్వీకరించిన శ్రావణ్ కుమార్‌కు స్వాగతం పలుకుతూ పుష్పగుచ్చాలతో ఆహ్వానం పలికిన డి ప్యూటీ తహసిల్దార్ శ్రీదేవి, రెవెన్యూ సిబ్బంది. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల ప్రజలకు సేవలు అందించేందుకు ముందుంటానని అన్నారు. ప్రజల సమస్యలు అవసరాలు అనుగుణంగా పనిచేస్తానన్నారు. పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి సౌకర్యాలను పరిశీలిస్తామన్నారు.

## కోనా ప్రభాకర్ రావు కళావేదిక ప్రారంభోత్సవం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం స్థానిక ఏవివి ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన శ్రీమాన్ కోన ప్రభాకర్ రావు సభా వేదికను ఆయన కుమారుడు బాపట్ల నియోజకవర్గ శాసనసభ సభ్యులు కోన రఘుపతి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభు త్వం విద్యార్థులకు అనేక సదుపాయాలు కల్పిస్తూ విద్యార్థుల యొక్క అభివృద్ధికి పాటుపడుతుందని తెలిపారు. తదుపరి విద్యా అభివృద్ధి సంఘం రఘుపతిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రెసిడెంట్ బి.హరినాధ మురళి, పి. రఘురాం , ట్రెజరర్ సుబ్బారాయుడు, టి. సుబ్బారావు, దీక్షితులు, సురగాని మురళిధర్, శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఎస్.వి. ఆర్.వి. ప్రసాద్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏలూరి పై అక్రమ కేసు ముమ్మాటికి కక్ష సాధింపు చర్య: నరేంద్ర వర్మ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నరేంద్ర వర్మ నిర్వహించిన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ ఏలూరి సాంబశివరావు పై అక్రమ కేసులు బనాయించారని,వైసిపి పార్టీ కి ఎవరైతే వ్యతిరేకంగా వుంటారో వారిపై కక్ష సాధింపులు చేస్తున్నారు.ఏలూరి సాంబ శివరావు కి సంబంధం లేని కంపె నీ లో ఆధారాలు లేకుండా ఏలూరి పై కేసులు పెట్టారు.దొంగ ఓట్లును బయ ట పెట్టిన వ్యక్తి పై కావాలని కక్ష పెట్టుకొని ఇలా చేశారు. రాబోయే ఎన్నికలో వైసీపీ పార్టీ ఓడిపోతుందనే ఉద్దేశంతో నేడు ఏలూరి సాంబశివరావు పై అక్రమ కేసు పెట్టారని తెలియ జేశారు. ప్రత్యేకించి మాట్లాడుతూ వైసిపి పాలనలో ప్రతి ఒక్కరిపై అక్రమంగా కేసులు పెట్టడం, కూల్చడం వంటివి చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారు. అది ఎక్కువ కాలం ఉండదు రేపు రాబోయే రోజుల్లో వైసిపి పార్టీ నాయకులకు ఇంతకు రెట్టింపు మేము ఏంటో చూపిస్తాం. బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబ శివరావు మీద అక్రమ కేసు పెట్టడం హేయమైన చర్య. ఒక మంచి నాయకుడు పై కావాలని బురద చల్లాలనే ఉద్దేశంతో నేడు ఇలా చేస్తున్నారు. న్యాయం ఎప్పటికైనా గెలుస్తుంది. ప్రజలు అంత గమనిస్తున్నారని రాబోయే ఎన్నికలలో వైసీపీ పార్టీ కి తగిన గుణపాఠం తప్పకుండ చెపుతారన్నారు నరేంద్ర వర్మ.

# ఘనంగా వివేకానందుని 162వ జయంతి వేడుకలు





బాపట్ల, మేజర్‌న్యూస్ : నీలో అనంత శక్తి ఉందని విశ్వాసం కలిగి ఉంటేనే నేను ఏదైనా సాధించగలను అనే నమ్మకాన్ని యువతకు చూపిన తత్వవేత్త స్వామి వివేకానంద అని రామకృష్ణ సేవా సమితి కార్యదర్శి నటరాజన్ అన్నారు. వివేకానందుని 162 వ జయంతి సందర్భంగా శుక్రవారం బాపట్ల పట్టణంలోని శ్రీ రామకృష్ణ సేవా సమితి లో ఉదయం తొమ్మిది గంటలకు సంకీర్తన, తిథి పూజ, సాయంత్రం ఆరాత్రికం, ఉపన్యాసం, సంకీర్తన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలమే జీవం, బలహీ నతే మరణం అంటూ స్వామి వివేకానంద భారతదేశానికి బలమును పెంపొందించుకోమని పిలుపునిచ్చారు. నీలో అనంత శక్తి ఉందని విశ్వాసం కలిగి ఉంటేనే నేను ఏదైనా సాధించగలను అనే నమ్మకాన్ని యువతకు చూపిన తత్వ వేత్త స్వామి వివేకానంద అని కొనియాడారు. చిన్నారులలో ఉన్న ఆత్మ ధైర్యమును ముందుకు కొనసాగించాలంటే మనకు మనపై నమ్మకం ఉండాల్సినదిగా వివేకానందుడు యువతి యువతకు లకు సూచించే వారన్నారు. శ్రీ వివేకాన ంద స్వామి లాగా భారతదేశాన్ని ప్రేమించడానికి ప్రయత్నిం చాలని ఆయనను ఆదర్శంగా తీసుకొని పనిచేయడం ద్వారా విద్యార్థులందరూ గొప్పతనాన్ని సాధించాలని, విద్యార్థులు తమ జీవితంలో మంచి నడతను ఎలా నేర్చుకోవాలో చెప్పే వివేకానంద స్వామి సందేశాన్ని వివరించారు. అందరూ కూడా మంచి మార్గంలో నడిచి భావితరాలకు మంచిని చూపిద్దామని నటరాజన్ తెలియజేశారు. చిన్నారులందరికీ మిఠాయిలను పంచిపెట్టి వివేకానందుని జన్మదిన వేడుక లను ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రసాద విని యోగం జరిగింది. ఈ కార్యక్రమంలో సురేష్, నరేష్, సమితి కార్యకర్తలు, చిన్నారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీరామకృష్ణ సేవా సమితిలో....



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం శ్రీరామకృష్ణ సేవా సమితి లో శ్రీ స్వామి వివేకానంద 162 వ జన్మతిధి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం మంగళ హారతి ,సుప్రభాతం,ప్రత్యేక పూజా ,నివేదన ,హారతి, కూచిపూడి నృత్యం, కోలాటం కార్యక్రమాలు జరిగాయి.గులాబీ ,చామంతి పూలతో అష్టోత్తర శతనామ పూజలు నిర్వహించారు. స్వామి వివేకానంద జీవితం పై శ్రీ రామకృష్ణ సేవా సమితి చీరాల అధ్యక్షులు వి ఎస్ ఎన్ మూర్తి ప్రసంగించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తిమ్మరాజు వెంకట సుబ్బారావు, ఉపాధ్యక్షులు ఏ. వెంకటే శ్వర్లు ,కాటూరి వెంకటేశ్వరరావు,పెనుమెత్స బాపిరాజు, పార్వతమ్మ ,మామిడాల సాంబశివరావు, కాకర్లపూడి రమణరాజు ,బుల్లియ్య ,శ్రీనివాసరావు ,ఆలపాటి రమణారావు, పానుగంటి హరినాధబాబు ,తుమ్మల శ్రీనివాసరావు, తునుగుంట్ల లలితబాబు ,సుబ్బారావు,జిడుగు వెంకటేశ్వర్లు, బాలకొటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల దీక్షకు కాంగ్రెస్ పార్టీ మద్దతు



రేపల్లె, మేజర్‌న్యూస్: ఏపీ టైటిలింగ్ యాక్ట్ 27/22 చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని రేపల్లె పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శి స్వామి నారాయణమూర్తి, రామనాథం సత్యనారాయణ, బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ గుడిపల్లి రవికుమార్, రేపల్లె పట్టణ కాంగ్రెస్ పార్టీ సభ్యులు మునిపల్లి ప్రదీప్, బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ ఆలూరి నారాయణ దీక్షలో కూర్చుని వారు మాట్లాడుతూ ఇటు వంటి ప్రజా వ్యతిరేక చీకటి చట్టాల వల్ల న్యాయస్థానాల మనుగడే ప్రశ్నార్థకమవుతుందన్నారు. ప్రజలు అందరూ తమ తమ ఆస్తులపై తమకు తెలియకుండానే హక్కులు కోల్పోతారని ఇప్పటికైనా ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మానుకొని ప్రజా రైతు వ్యతిరేక చట్టాలను వెంటనే బేషరతుగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు . ఇదే విధమైన నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తే ధర్నా కార్యక్రమాన్ని మరింత ఉధృతం చేస్తు ప్రజా రైతు చైతన్య యాత్రలు చేపడతామని హెచ్చరించారు.ఈ దీక్షకు గుంటూరు బార్ అసోసియేషన్ న్యాయవాదులు నీలం రామ్మోహన్రావు, కట్టా కాళిదాసు, కొల్లి శంకర్రావు, సిహెచ్ రవీంద్రబాబు, సాయి బాల వరప్ర సాద్, వంశి లు సంఘీభావం తెలిపారు. ప్రజా సంఘాలు రైతులు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు. ఈ కార్యక్ర మంలో న్యాయవాదులు ,న్యాయవాద గుమస్తాలు పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖ మంత్రికి పేద రైతులపై ఎందుకీ కక్ష

- జనతాదళ్ అధ్యక్షులు సాయిబాబు ఆరోపణ

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా 35 లక్షల యకరాలకు సర్వాది. కారాలు ఇస్తే, దానికి వ్యతిరేకంగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ధార్మిక భూములు రైతు లకు చెల్లవని రెవెన్యూ అధికారులను, దేవాదాయ శాఖ కమి షనర్ ను సమావేశపరిచి పేద రైతులకు దక్కని వ్వకూడదని కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని జనతాదళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తాతా సాయిబాబు ఆరోపించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దానం ఇచ్చే వాళ్లని, ఇచ్చుకున్న వాళ్లని,కొనుగోలు చేసే వాళ్ళను కచ్చితంగా శిక్షించా లనే ఉద్దేశ్యం ఉందని అభిప్రాయాన్ని సాయిబాబు వ్యక్తం చేశారు.మానవత్వంలో న్యాయం, ధర్మం,సత్యం కొన్ని వేల సంవత్సరాల నుండి కాపాడు కుంటూ వస్తుంటే రాష్ట్ర మంత్రి తుడిచి పెట్టేయాలని అనుకుంటున్నారని సాయిబాబు పేర్కొన్నారు. అధికా రంలో ఉన్న మంత్రులు బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావులు వారికి వ్యతిరేకంగా సమావేశాలు వేసి పేదలకు దక్కే పొలాలను దక్కనివ్వకుండా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ని దెబ్బతీచే విధంగా వ్యవహరిస్తున్నారని సాయిబాబు ఆరోపించారు.

## ఉత్తమ వ్యవసాయ శాఖ అధికారిగా జి .మీరయ్య



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల వ్యవసాయ శాఖ అధికారి జి.మీరయ్య జిల్లా ఉత్తమ వ్యవసాయ అధికారిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా ఆయనను సత్కరించి,ప్రశంసా పత్రాన్ని అందించారు.ఇంతకుముందు ఎన్నడూ లేని విధంగా మండల స్థాయి అధికారులను, సచివాలయం సిబ్బందిని గుర్తించి ఇటువంటి ప్రశంశ పత్రాలు అందజేసినందుకు జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఆ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఏవో మీరయ్యను,ఎంపీపీ దావూరి వెంకటలలితామల్లేశ్వరరావు, జడ్పిటిసి తిరువీదుల ఉదయ భాస్కరి బాలాజీ లు,ఏపీఎం శ్రీమన్నారాయణ మరియు కార్యాలయ సిబ్బంది,ఏవో మీరయ్యను శాలువాలతో, పూలమాలలతో,బొకేలతో సన్మానించారు.

## విద్యుత్ షాక్ తో ఎయింట్ కార్మికుడు మృతి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: విద్యుత్ షాక్ తో ఓ కార్మికుడు మృతి చెందిన సంఘటన బాపట్ల పట్టణంలో చోటు చేసుకుంది. సమాచారం మేరకు నరసయ్య పాలెం గ్రామానికి చెందిన దాసి డానియల్ కుమారుడు దాసి ప్రదీప్ కుమార్ 24 వృత్తి రీత్యా పెయింట్ పనులు నిమిత్తం బాపట్ల పట్టణం హయ్యర్ నగర్ లో నివాసముంటు గత కొన్ని సంవత్సరాలుగా పెయింట్ పని చేస్తూ తల్లితండ్రులు పోషిస్తున్నాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం పట్టణంలోని వివేకానంద కాలనీలో డాబాపై పనిచేస్తున్న సమయంలో విద్యుత్ షాక్ కు గురై స్పృహతప్పి పడిపోయాడు.గమనించిన తోటి కార్మికులు విద్యుత్ వైర్ ను పక్కకు తొలగించి స్థానిక ఏరియా వైద్యశాలకు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందారని తెలపడంతో పోస్టుమార్టం నిమిత్తం మృదేహాన్ని తరలించారు.కార్మికుడి మరణవార్త విన్న తోటి కార్మికులు అధిక సంఖ్యలో వైద్యశాలకు చేరుకుని కన్నీటి పర్యంతమయ్యారు.ఈ ఘటనపై పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఒకవైపు ఫ్లెక్సీ పోరు.. మరోవైపు ఇన్‌ఛార్జిల మార్పు










**మొదటి పేజీ తరువాయి**

నియమించడంతో జిల్లా పరిధిలో ఉన్న ఒంగోలు మినహా మిగిలిన నియోజకవర్గాలలో ఇన్‌చార్జ్‌ల మార్పు ప్రక్రియను వైకాపా పూర్తి చేసింది. ఒంగోలు ఎంపిగా చెవిరెడ్డి పోటీ చేస్తారని అధిష్టానం స్పష్టం చేసినప్పటికి ఒంగోలు ఎమ్మెల్యేగా ఉన్న బాలినేని ఎంపి అభ్యర్థిగా మాగుంటను నియమించాలని పంతానికి పోవడంతో ఒంగోలు అసెంబ్లీ స్థానం విషయంలో ఇప్పుడు సందిగ్ధత నెలకొంది. అధిష్టానం తన మాటను పెడచెవిన పెట్టడంతో బాలినేని ఎవరికీ అందుబాటులో లేరని ఫోన్ సైతం స్విచ్ఆఫ్‌లో ఉందని క్యాడర్ అంటుంది.

**ముగ్గురు సిట్టింగ్‌లు, సీనియర్‌కు షాక్**

వైకాపా చేపట్టిన మార్పు ప్రక్రియలో జిల్లాలో ముగ్గురు సిట్టింగ్ ఎమ్మెల్యేలకు, ఓ సీనియర్ నాయకుడికి వైకాపా మొండిచేయి చూపింది. సంతనూతలపాడు ఎమ్మెల్యే సుధాకర్‌బాబు, కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్, దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్‌ను పోటీ నుంచి తప్పించినట్లయింది. మార్కాపురం సీటు కోసం ప్రయత్నాలు చేస్తున్న వైకాపా జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డికి మరోసారి వైకాపా అధిష్టానం నుంచి చేదు అనుభవం ఎదురైంది. ప్రకాశం జిల్లా పరిధిలో వైకాపా ఎనిమిది నియోజకవర్గాల కు గాను నాలుగు స్థానాలలో కొండపి, సంత నూతల పాడు, మార్కాపురం, గిద్దలూరు తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలకు వివిధ స్థానాల్లో అవకాశం కల్పించగా, ఒక స్థానంలో అంటే దర్శిలో మాజీ ఎమ్మెల్యేకు అవకాశం ఇచ్చింది. యర్రగొండ పాలెం, కనిగిరి రెండు స్థానాలలో అసెంబ్లీ ఎన్నికలకు ఏ మాత్రం సంబంధం లేని కొత్త వ్యక్తులను బరిలోకి దించింది.

**ఫ్లెక్సీల కలకలం**

ఇద్దరు రెడ్ల మధ్య పోరు మంత్రి నాగార్జునకు సెగగా మారింది. ఒంగోలులో ఏర్పాటు చేసిన చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఫ్లెక్సీలను మంత్రి నాగార్జున క్యాంప్ కార్యాలయంలో సమీపంలో గుర్తుతెలి యని వ్యక్తులు చించి కాల్చివేయడం నాయకుల మధ్య అంతరాన్ని స్పష్టం చేస్తోంది. గత కొంత కాలంగా బాలినేని ఎంపి అభ్యర్థి విషయంలో అధిష్టానంతో విభేదిస్తున్నారు. ఈ తరుణంలో ఎంపి అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పోటీలో ఉంటారని అధిష్టానం తెలపడంతో ఇరువురి మధ్య అంతరం పెరిగింది. ఈ క్రమంలో చెవిరెడ్డి ఫ్లెక్సీలను చించడం రాజకీయంగా నాయకుల మధ్య ఉన్న విభేదాలను స్పష్టం చేస్తుంది. అయితే మంత్రి నాగార్జున తమ నాయకుడు బాలినేని శ్రీని వాసరెడ్డి అని ఆయన మద్దతు తమకే ఉంటుందని తెలపడంపై ఎంపి అభ్యర్థిగా చెవిరెడ్డిని వ్యతి రేకిస్తున్నారనేది స్పష్టమౌతుందని పార్టీ వర్గీయులు చర్చించుకుంటున్నారు.

**జిల్లా వైకాపా ఇన్‌ఛార్జిల జాబితా**

సంతనూతలపాడు-మేరుగ నాగార్జున, కొండపి - ఆదిమూలపు సురేష్, దర్శి- బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, గిద్దలూరు -కుందూరు నాగార్జు నరెడ్డి, మార్కాపురం -అన్నా రాంబాబు, కనిగిరి - దద్దాల నారాయణయాదవ్, యర్రగొంపాలెం - తాడిపర్తి చంద్రశేఖర్, ఒంగోలు - సందిగ్ధత.

# అక్రమ కేసులు, అరెస్టులతో ఏలూరి ప్రతిష్టను దెబ్బతీయలేరు

మచ్చలేని స్వచ్ఛమైన నాయకుడు మా సాంబన్న

దొంగే దొంగ అన్న చందంగా అధికార పార్టీ నేత ఆరోపణలు

బహిరంగ వసూళ్లకు పాల్పడుతుందెవరో అందరికీ తెలుసు

కర్రలు, కారంపొడితో వచ్చిన వ్యక్తి ఎక్కడ?

ప్రశ్నించిన మా నాయకుడిపై కేసులు సరికాదు

విలేకరుల సమావేశంలో పర్చూరు మండల పార్టీ అధ్యక్షులు షేక్ షంషుద్దీన్



పర్చూరు, మేజర్‌న్యూస్: పర్చూరు నియోజకవర్గంలో గత పదేళ్లుగా ప్రశాంతంగా ఉందని, అరాచకాలు, అలజడి, దౌర్జన్యాలు చేస్తే ఎవరూ భయపడరని అక్రమ కేసులతో అరెస్టులతో మా నాయకుడు ఏలూరిని, క్యాడర్‌ను భయపెట్టలేరని తెలుగుదేశంపార్టీ పర్చూరు మండల పార్టీ అధ్యక్షుడు షేక్ షంషుద్దీన్ అన్నారు. అక్రమ కేసులు అరెస్టులతో ఎమ్మెల్యే ఏలూరి ప్రతిష్టను దెబ్బతీయలేరని చెప్పారు. ప్రజాసేవ లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చి అభివృద్ధి సంక్షేమం అనే ఆయుధాలను ప్రజలకు పరిచయం చేసి పర్చూరులో ప్రగతి పథంలో నిలిపిన ఘనత ఏలూరిదే అన్నారు. దౌర్జన్యాలకు దాడులకు భయపడే వారు ఎవరూ లేరని ముందు మా నాయకుడిని తాకాలంటే ముందు కేడర్ను తాకాలన్నారు. తెలుగుదేశం పార్టీ కుటుంబం ఒక క్రమశిక్షణ కలిగిందని కేసులకు అరెస్టులకు భయపడరని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎక్కడ అభివృద్ధి చేసిన దాఖలాలు లేవన్నారు. అధికార పార్టీ పేరుతో అక్రమాలు అరాచకాలు దౌర్జన్యాలు వసూళ్ళకు పాల్పడుతుంది ఎవరో ప్రజలందరికీ తెలుసు అన్నారు. బహిరంగంగా మైనింగ్ ఇసుక, రేషన్ బియ్యం పేరుతో అక్రమ వసూలు చేస్తుంది ఎవరో చిన్నపిల్లవాడిని అడిగినా చెబుతారని తెలిపారు. దొంగే దొంగ అన్న చందంగా అధికార పార్టీ నేత కేకల వేస్తున్నారని అన్నారు. మచ్చలేని స్వచ్ఛమైన నాయకుడు సాంబన్న అన్నారు. వైసిపి నాయకులను అడిగినా ఏలూరి సేవ ఆయన మంచితనం ఇట్టే చెబుతారన్నారు. అలాంటి నాయకుడు పై అవాక్కులు చవాకులు పేలడం మీకే మంచిది కాదన్నారు. ఎమ్మెల్యే ఏలూరిపై విమర్శలు చేసిన నాయ కులందరూ ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. దాడికి వచ్చిన వ్యక్తిని వదిలి ఫిర్యాదు చేసేందుకు వచ్చిన ఫ్యాక్టరీ యజమా నులు తెలుగుదేశం పార్టీ నాయకులపై కేసులు నమోదు చేయడం రాష్ట్రం లో శాంతి పద్ధతుల పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని నిబంధన దొంగలు తొక్కి అధికార పార్టీకి వత్తాసు పలికిన అధికారులు అందరూ తగిన మూల్యం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పర్చూరు మండల పార్టీ అధ్యక్షుడు షైక్. షంషుద్దిన్,టౌన్ పార్టీ ప్రెసిడెంట్ కృష్ణ, ఎంపీటీసీ కాపు రవిచంద్, ధూళిపాళ్ల వెంకటస్వామి, కోడూరు శేషా బ్రహ్మాచారి, కొరటాల సురేష్, గిరి, మల్లికార్జునరావు, సాంబయ్య, శ్రీరామ్ సుబ్బారావు, శ్రీధర్,అప్పలనే వెంకటేశ్వర్లు, దాసికిరణ్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## నిత్యం ప్రజల్లో ఉండాలి

**మొదటి పేజీ తరువాయి** రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ చేపట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ బాబు ష్యూరిటీ బాండ్స్ కార్యక్రమాన్ని ఇంకా చేయని బూత్‌లలో త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రతీ ఇంచార్జి కూడా సోషల్ మీడియా ద్వారా జగన్మోహన్ రెడ్డి ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలకు తెలియజేసి, వారికి అండగా తెలుగుదేశం పార్టీ నిలుస్తుందని పట్టణ, గ్రామాలలో కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. నగరం, గ్రామాలలో స్థానికంగా ఉన్న సమస్యలపై తెలుగుదేశం పార్టీ నాయకులు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ నేటి వైసీపీ ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అన్యాయాలపై ప్రజల పక్షాన పోరాటం చేయాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో పార్టీ పరిశీలకులు కొఠారి నాగేశ్వరావు, కామేపల్లి శ్రీనివాసరావు, ద్వారాబాకుల శ్రీనివాసులరెడ్డి, జూటూరి కృష్ణ, షైక్ కపిల్‌బాషా, బండారు మదన్, దాయినేని ధర్మ, కమ్మ వెంకటేశ్వర్లు, పి.వెంకటేశ్వరడ్డి, గ్రూప్ ట్రేనిర్ గోపు విరంజినేయులు, ఐటీడీ ఇంచార్జి నక్కా శ్రీను పాల్గొన్నారు.

## 26న అంబేద్కర్ వాదుల మహా సభ పోస్టర్ ఆవిష్కరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్:దళిత బహుజన సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఫిబ్రవరి 26వ తేదీన ఒంగోలు అంబేద్కర్ భవనంలో జరుగు అంబేడ్కర్ వాదుల మహాసభకు సంబంధించి కరపత్రం ఆవిష్కరణ జరిగింది. శుక్ర వారం నగరంలోని అంబేద్కర్ భవన్‌లో దళిత సంఘాల ఐక్య వేదిక జాతీయ అధ్యక్షులు చప్పిడి వెంగళరావు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా దళిత సంఘాల నేతలు మాచావరపు జూలియన్, నీలం నాగేంద్రరావు, దాసరి శివాజి, దారా అంజయ్యలు పొల్గొన్నారు. 26వ తేదిన ఒంగోలు అంబేడ్కర్ భవనంలో దళిత సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో జరుగు అంబేడ్కర్ వాదుల మహాసభను దళిత బహుజనులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైతన్యబీసీ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పోటికలపూడి జయరామ్, మాలభేరి జాతీయ యువజన సంఘం అధ్యక్షుడు చప్పిడి ప్రియతం, మాలభేరీ జిల్లా అధ్యక్షులు మేదికొండ విద్యాసాగర్, గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు లోబడి తొలగింపులు, చేర్పులు జరగాలి




**మొదటి పేజీ తరువాయి** పంపించాలని ఈ.ఆర్.ఓ.లకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, డి.ఆర్.ఓ ఆర్.శ్రీలత, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మాగుంట వెంటే మాదిగలు : కొమ్ము సుజన్ మాదిగ

మాగుంటతో మాట్లాడాక భవిష్యత్ కార్యాచరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా రాజకీయాల్లో అజాతశత్రువుగా ఉన్న పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డితోనే మాదిగల రాజకీయ ప్రయాణం అని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ ప్రకటించారు. శుక్రవారం ఒంగోలు అంబేద్కర్ భవన్లో జరిగిన అత్యవసర కార్యవర్గ సమావేశంలో సుజన్ మాట్లాడారు. మాగుంట శ్రీనివాసరెడ్డి దళితుల పక్షపాతి అని, మాగుంట కుటుంబం దళిత బహుజనులకు నాలుగు దశాబ్దాలుగా అండగా ఉందన్నారు. మాగుంట శ్రీనివాస్ రెడ్డి పట్ల వైసిపి అధిష్టానం అమర్యాదగా ప్రవర్తించడాన్ని ఖండిస్తున్నామన్నారు. రాజకీయాల్లోకి వచ్చి మాగుంట కుటుంబం మాగుంట సుబ్బరామిరెడ్డిని కోల్పోయిందన్నారు. కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా మాగుంట కుటుంబాన్ని నెల్లూరు, ప్రకాశం జిల్లా ప్రజలు అభిమానిస్తారనే విషయం ప్రతి ఒక్కరికి తెలుసన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి మాగుంట శ్రీనివాస్ రెడ్డిని కించపరిచేలా మాట్లాడటం దళిత బహుజనులను బాధించిందన్నారు. మాదిగలు ఎప్పుడూ మంచితోనే ఉన్నారని, మంచి తోటే ఉంటారన్నారు. రాజకీయంగా మాగుంటకు అన్యాయం జరిగిందని, అవమానం జరిగిందని మాదిగ సంక్షేమ పోరాట సమితి భావిస్తున్నట్టు సృజన్ మాదిగ ప్రకటించారు. రాజకీయంగా పరాభవించబడ్డ మాగుంట శ్రీనివాసరెడ్డికి మాదిగల మద్దతు ఉంటుందన్నారు. మాగుంట శ్రీనివాసరెడ్డి ఒంగోలు వచ్చాక ఆయన్ను వ్యక్తిగతంగా కలిసి భవిష్యత్ కార్యాచరణ నిర్ణయిస్తామని సుజన్ తెలిపారు. ఈ సమావేశంలో జెండ్రాజుపల్లి ఆంజనేయులు, గంగవరపు శేఖర్, కన్నా అభిషేక్, శేషారావు తదితరులు పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితులకు నిధులు కేటాయించాలి: మోజేష్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : అగ్రిగోల్డ్ బాధితుల పోరాట సంఘం సమావేశం నగరంలోని ఎల్‌బిజీ భవన్‌లో అద్దంకి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి వి. మోజెస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అగ్రిగోల్డ్ బాధితులకీ ఇచ్చిన మాటప్రకారం పూర్తిగా న్యాయం చేయకుండా మాట తప్పారు అని ఆరోపంచారు. 20 వేల లోపు వారికీ కూడా పూర్తిగా డబ్బులు ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. నేను అధికారంలోకీ వచ్చిన 6 నెలల్లో అగ్రిగోల్డ్ బాధితులందరికి పూర్తిగా డబ్బులు చెల్లిస్తానని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి 5 సం.లు పూర్తి అయినా పట్టించుకోకపోవటం అన్యాయం అని అన్నారు. ఈ నెలలో జరిగే బడ్జెట్ సమావేశాల్లో నైనా నిధులు కేటాయించి అగ్రిగోల్డ్ బాధితులకిచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో ప్రజాక్షేత్రంలో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరిక చేశారు. ఈ సమావేశంలో కె.విశాలాక్షి, టీ.వెంకటేశ్వర్లు, కె. ప్రసాద్, కె. జాన్‌బాబు, సిహెచ్ గోవిందు, డి. సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



## సెమిస్టర్ పరీక్షా ఫలితాలు విడుదల



నగరం, మేజర్‌న్యూస్: స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో 2023 డిసెంబర్ నెలలో నిర్వహించిన 3,4 సెమిస్టర్ పరీక్షా ఫలితాలను శుక్రవారం కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్యచౌదరి విడుదల చేశారు. ఈ సెమిస్టర్ ఫలితాల్లో విద్యార్థులు అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించారన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ పంచుమర్తి శ్రీనివాసరావు, కన్వీనర్ వల్లభనేని విష్ణువర్ధనరావు, కమిటీ సభ్యులు బి. ప్రకాష్‌బాబు, బి. వెంకటేశ్వరరావు, ఎల్. సురేష్, ఎ. నరసింహారావులు పాల్గొన్నారు.

## ఈ నెల 9వ తేదీ నుంచి మండల బీజేపీ పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహణ



నగరం, మేజర్‌న్యూస్: ఈ నెల 9వ తేదీ నుంచి నిర్వహించే పల్లెకు పోదాం కార్యక్రమాన్ని మండల బీజేపీ సమావేశంలో నిర్ణయించారు. శుక్రవారం మండల పరిధిలోని ఏలేటిపాలెంలో స్థానిక మండల బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు అంకెం శివనాగేశ్వరరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశంలో మండల మైనార్టీ మోర్చా అధ్యక్షుడుగా యాకత్‌అలీబేగ్‌ను నియామకం చేశారు. కార్యక్రమంలో పల్లెకు పోదాం ఇన్‌చార్జి, జిల్లా మాజీ సెక్రటరీ కొలగాని సునీత, మండల జనరల్ సెక్రటరీలు వెంకటరావు, కోటేశ్వరరావు, యువమోర్చా అధ్యక్షుడు శెట్టిపల్లి సాంబశివరావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు శెట్టిపల్లి శ్రీనివాసరావు, మైనార్టీ నాయకులు సుభాని తదితరులు పాల్గొన్నారు.

## 354 మంది రోగులకు పరీక్షలు



నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్దవరంలో శుక్రవారం జాస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపులో స్పెషలిస్టు వైద్యులు ఎం. రత్నకుమారి, సురేంద్రనాథ్, నజీలాపర్విన్, ఆర్. జాన్‌ప్రసాద్‌లు హాజరై రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. 354 మంది రోగులకు పరీక్షలు చేశారు. వీరిలో 42 మంది కంటికి సంబంధించిన వ్యాధులకు, ఇద్దరు గర్భవతులకు పరీక్షలు చేశారు. మరో ఇద్దరిని మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ వైద్యశాలకు వైద్యులు రిఫర్ చేశారు. కార్యక్రమంలో సిహెచ్ఓ బాబురావు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## జాన్ సైదా బాబా వారి గంధ మహోత్సవంలో నక్కా ఆనందబాబు



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: వేమూరు మండలం జంపని గ్రామంలో జాన్ సైదా బాబా వారి గంధ మహోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి,తెలుగుదేశం పార్టీ ప్యోలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు.
ఈ గంధ మహోత్సవ కార్యక్రమంలో జాన్ సైదా బాబా వారిని దర్శించుకు న్న అనంతరం జరిగిన దువా కార్యక్రమంలో మాజీ మంత్రి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జంపని గ్రామస్తులు పాల్గొన్నారు.

# కేశన శంకరరావు పైన చేసిన వ్యాఖ్యలు సరైనవి కావు

## బీసీ సంఘం ఉపాధ్యక్షులు జొన్నాదుల



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు బీసీల అభ్యున్నతికి చేస్తున్న కృషి ఎనలేనిదని,ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జొన్నాదుల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.మండల కేంద్రమైన భట్టిప్రోలు లో శుక్రవారం జరిగిన బిసి సంఘం సమావేశంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, బీసీల్లోని అన్ని కులాల సంఘ నాయకులతో చర్చలు జరిపి ఏకతాటిపై తీసుకొచ్చే విధంగా పనిచేస్తున్న నాయకుడు రాష్ట్రంలో ఎవరైనా ఉన్నారంటే,అది కేశన శంకరారావు మాత్రమే నని చెప్పడానికి ఎంతో గర్వంగా ఉందన్నారు.అటువంటి శంకరరావు మీద, అసత్య ఆరోపణలు తమ సంఘం నియోజకవర్గ పూర్వ అధ్యక్షులు మురాల వాసుదేవ్ చేయటం సిగ్గుచేటన్నారు. వాసుదేవ్ ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పేదమ్ముందా నీకు అని ఆయన ప్రశ్నించారు.బీసీల సమస్యల పరిష్కారం పైన రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను ప్రశ్నించే విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శంకరరావు తప్ప ఇంకెవరైనా ఉన్నారా అని ఆయన ప్రశ్నించారు.వేమూరు నియోజకవర్గ అధ్యక్షుడిగా పనిచేసిన మురాల వాసుదేవ్ సంఘాన్ని అడ్డం పెట్టుకుని తన స్వప్రయోజనాలకు తన ఎదుగుదలకు,ఆర్థిక ఎదుగుదలకు ఉపయోగించుకుని ఒంటెద్దు పోకడ పోయారని ఆయన ప్రశ్నించారు. అతని సోషల్ మీడియాలో శంకరరావు మీద అను చిత వ్యాఖ్యలు చేయడం మేము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వాసుదేవ్ ఖబర్దార్ నోరు అదుపులో పెట్టుకోకపోతే తీవ్ర పరిణమాలు ఎదుర్కొంటావు.బీసీ సంఘం నాయకుడిగా మీరు నియమితులైన రెండు సంవత్సరాలు అవుతుంది,అయితే ఈ రెండు సంవత్సరాల్లో నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం ఒక్కసారైనా పెట్టారా,మీరు వేసిన కమిటీ సభ్యులతో ఎప్పుడైనా జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్నార.వేమూరు నియోజకవర్గ అధ్యక్షుడుగా రాష్ట్ర నాయకులు వేరే నియోజకవర్గ ఇతర పార్టీ ఇన్చార్జిని కలిసి నీ హెూదా పెంచుకునే విధంగా మాత్రమే పనిచేసిన మాట వాస్తవం కాదా, రుజువులతో సహా మా దగ్గర ఉన్నాయి,మీరు పని చేయడానికి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్థిక సహకారం కూడా అందించిన మాట వాస్తవం కాదా,గతంలో మండల అధ్యక్షుణ్ణి ఎటువంటి సంప్రదింపులు చేయకుండానే తొలగించిన మాట వాస్తవం కాదా,నియంతలాగా నువ్వు పని చేసిన మాట వాస్తవం కాదా,సంఘ సభ్యుల గురించి, విలేకరులకు సైతం ఫోన్ చేసి,నువ్వు నానా దుర్భాషలాడిన మాట వాస్తవం కాదా,స్వలాభం లేకుండా నువ్వు ఎక్కడైనా బీసీ సమస్యల పైన,పనిచేసే ప్రాంతం గాని,ఎక్కడైనా పనిచేసే విషయాలుగాని ఉంటే అవి తెలియపరచగలరు.ఖబడ్దార్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావును గురించి మాట్లాడే అర్హత నీకు లేదన్నారు.ఏడు నెలల నుంచి నీ కార్యచరణ పై రాష్ట్ర జిల్లా నాయకులు పలుమార్లు నిన్ను హెచ్చరించిన,నువ్వు ఎవరిని పట్టించుకోకుండా,ఇష్టానుసారంగా నీవు సైలెంట్ గా ప్రవర్తించిన మాట వాస్తవం కాదా,అయినప్పటికీ నిన్ను జిల్లా కమిటీలోకి ఆహ్వానిస్తూ నియోజకవర్గ అధ్యక్షుడిగా మాజీ సర్పంచ్ రాయన ప్రసాదరావును నియమించటం జరిగిన మాట వాస్తవం కాదా,కేవలం నీ యొక్క నియంత వ్యవహార శైలివల్లనే తొలగించడం జరిగింది తప్ప నీపై వేరే ఎటువంటి ఉద్దేశం లేదన్నారు.గత వారం రోజుల నుంచి మీకు పలుసార్లు జిల్లా నాయకులు ఫోన్లో ద్వారా మాట్లాడలేదని ప్రశ్నించారు.నీ ఇష్టానుసారంగా ప్రవర్తిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని బీసీ నాయకులు హెచ్చరించారు.జిల్లా ఉపాధ్యక్షుడు జొన్నాదుల వెంకటేశ్వరరావు నియోజకవర్గం అధ్యక్షుడు రాయన ప్రసాదరావు,న్యాయ సలహాదారుడు అంగలకుదురు నటరాజ్,నాయకులు యరగళ్ల సాంబశివరావు, కూరపాటి రఘురామయ్య తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో మౌంట్ పోర్ట్ విద్యార్థుల సేవలు






రేపల్లె, మేజర్‌న్యూస్: విద్యార్థులు సమాజసేవలో ముందుండి సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని మౌంట్ ఫోర్ట్ పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ కిరణ్ కుమార్ అన్నారు.మౌంట్ ఫోర్ట్ పాఠశాల వ్యవస్థాపకులు సెయింట్ మౌంట్ ఫోర్ట్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రాంగణం నందు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు .ముందుగా మౌంట్ ఫోర్ట్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు మౌంట్ ఫోర్ట్ జీవిత చరిత్రను, సొసైటీ ఏర్పాటు చేయుట గురించి నాటిక రూపంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ మౌంట్ ఫోర్ట్ వివిధ దేశాలలో స్థాపించిన విద్యాసంస్థలు, సేవా సంస్థలు, హాస్పిటల్స్ అనేక రకాలైన స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా అనేకమంది విద్యా, ఉద్యోగం, నైపుణ్యం, సాంస్కృతిక, క్రీడా రంగాలలో అభివృద్ధి, ఉపాధి పొందుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు స్వచ్ఛందంగా నగరం మండలం, అల్లపర్రు గ్రామంలో ఉన్నటువంటి అమ్మబడి వృద్ధుల ఆశ్రమంను సందర్శించి, అక్కడ ఉన్నటువంటి వృద్ధులకు వారికి కావలసిన వంట సామాగ్రి, కిరాణా సామా గ్రి అందచేశారు. వారికి బకెట్స్, టవల్స్ పంపిణీ చేశారు. అందుకు అక్కడ ఉన్న వృద్ధులు చాలా ఆనందించారు. ఈ కార్యక్రమంలో పాటశాల వైస్ ప్రిన్సిపాల్ బ్రదర్ జాన్ పాల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ ను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్:బాపట్ల మండలము ముత్తయ్య పాలెం గ్రామము నందు ఇంటి వద్దకే నిత్యావసర సరుకుల పంపిణీ జరుగు ప్రక్రియను జిల్లా జాయింట్ కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ పర్యవేక్షణలో జిల్లా పౌర సరఫరాల అధికారి, బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి, బాపట్ల మండల ఎం డి యు (ఐ డి జి ఎన్ 75010) వాహనమును తనిఖీ చేసి నిత్యావసర సరుకుల కార్డుదారులకు అందిస్తున్న విధానము, పంపిణీ విధానమును సమీక్షించారు. ఈ కార్యక్రమము నందు జిల్లా పౌర సరఫరాల అధికారి ఐబి విలియమ్స్, ఆర్డిఓ జి రవీంద్ర, బాపట్ల మండల తహసిల్దార్ ఎం శ్రావణ్ కుమార్, ఉప తహసిల్దార్,(సి ఎస్) సంబందిత క్లస్టర్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లోనే పార్టీ కార్యక్రమాలు విడ్డూరం



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ప్రభుత్వ కార్యలయాల్లో అధికార పార్టీ వారు తమ సొంత కార్యక్రమాలకు వినియోగినుంచుకుంటూ ప్రభుత్వ కార్యలయాలకు వచ్చే సామాన్య ప్రజలకు ఇబ్బంది కలిగించిడం దుర్మార్గమైన చర్యని టిడిపి మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం వెలిగండ్ల టిడిపి కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలిగండ్లలో నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించడం వలన ప్రభుత్వ కార్యాలయానికి వచ్చే ప్రజలు, అర్జీదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కున్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు అనుమతించడంపై తీవ్ర అభ్యంతరం తెలిపారు. అధికారులు, అధికార పార్టీ నాయకులకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులుగా చెప్పుకునే వాలంటీర్లు సైతం పార్టీ కార్యక్రమాలకు హాజరు కావడం ఏంటని ప్రశ్నించారు.

## ఆర్ బి కే లో పనిచేసే వి ఏ ఏ ఆత్మహత్య



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: వేమూరు మండలంలోని చావలి రైతు భరోసా కేంద్రంలో వి ఏ ఏ గా పని చేస్తున్న పూజిత(23) తన స్వగ్రామమైన వేమూరు మండలంలోని పెరవలిలో గురువారం సాయంత్రం,తను నివాసం ఉంటున్న ఇంటిలో ఫ్యానుకు ఉరివేసుకుని మృతి చెందింది.గ్రామానికి చెందిన ఆటోవాలా సుధాకర్ కు ఇద్దరు కుమార్తెలు కాగా పెద్ద కుమార్తె జర్మనీలో ఉంటుంది.రెండవ కుమార్తె పూజిత చావలి ఆర్బికెలో ఉద్యోగం చేస్తోంది. తాము అద్దెకుంటున్న ఇంటిలో ఉరివేసుకొని మృతి చెందిది,ఆమె మృతికి కారణాలు ఉద్యోగపరంగా అధికారులు ఒత్తిడే కారణ మంటున్నారు.గురువారం ఉదయం యధావిధిగా డ్యూటీ కి వెళ్ళగా ఆర్ బి కే నుండి ఎరువుల విక్రయం ద్వారా చెల్లించాల్సినటువంటి డబ్బులు గురించి అధికారులు తీవ్రస్థాయిలో మం దలిచినట్లు తెలియవచ్చింది.అధికారుల ఒత్తిడి కారణంగా మనస్థాపానికి గురైన పూజిత ఆత్మహత్య చేసుకుందని కుటుంబ సభ్యులు తెలియజేశారు. కానీ ఆర్ బి కే ద్వారా యూరియా కట్టలు అమ్మకంలో మూడు లక్షల రూపాయ లు చెల్లించాల్సి ఉండగా ఈ విషయ ం పై గత మూడు వారాల నుండి ఆమెపై ఒత్తిడి పెరగడంతో మానసిక వేదకు గురై ఆత్మహత్య చేసుకున్నట్లు తోటి ఉద్యో గులు తెలియ జేస్తున్నారు.కిందిస్థాయి ఉద్యోగులపై అధికారులు ఒత్తిడి పెరిగి పోతుందని ఇందుమూలంగా పూజిత ఆవేదనకు గురైనట్లు వ్యవసాయ శాఖ యూనియన్ నాయకులు ఆరోపిస్తు న్నారు. శుక్రవారం వ్యవసాయ శాఖ యూనియన్ నాయకులు పూజిత మృదే హాన్ని సందర్శించిన నివాళులు అర్పిం చారు.

## సిఆర్‌పిగా విధులు నిర్వహిస్తున్న సుజాత గుండెపోటుతో మృతి



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్లపాడు స్కూల్ కాంప్లెక్స్ నందు సిఆర్పిగా విధులు నిర్వహిస్తున్న టి.సుజాత ఈనెల 1న తన స్వగ్రామైన కొణిజేడు గ్రామంలో గుండెపోటుతో మరణించినట్లు మండల విద్యాశాఖ అధికారి చెంచు పున్నయ్య ఒక ప్రకటనలో తెలిపారు. సుజాత మృతి పట్ల మండలంలోని అధికారులు, నాయకులు, సుజాత కుటుంబ సభ్యులకు తమ సంతాపాన్ని తెలిపారు.

## వేమూరు ఎస్సైగా బాధ్యత స్వీకరించిన రాజశేఖర్



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: వేమూరు పోలీస్‌స్టేషన్ నూతన ఎస్సైగా రాజశేఖర్ శుక్రవారం ఉద్యోగ బాధ్యత స్వీకరించారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా ఇప్పటివరకు ఇక్కడ పని చేసిన నాగరాజు వి ఆర్ కు వెళ్ళగా చందోలు ఎస్ఐ గా పని చేస్తున్న రాజశేఖర్ వేమూరుకు బదిలీపై వచ్చారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ మండల గ్రామాల్లో శాంతిభద్రల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని,రానున్న ఎన్నికలు సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## జగనన్న ఇళ్ల స్థలాల ఎన్ పి ఐ రిజిస్ట్రేషన్ ప్రక్రియ



కొల్లూరు,మేజర్‌న్యూస్: కొల్లూరు నవ రత్నాలు, పేదలందరికీ ఇల్లు ఇంటి స్థల ం బదలాయింపు దస్తవేజు కొల్లూరు సచి వాలయం 1 లో ఎన్ పి ఐ రిజిస్ట్రేషన్ ప్రాసెస్ శుక్రవారం సాయంత్రం 12 పూర్తయినట్లు కొల్లూరు పంచాయతీ కార్యదర్శి బి. మల్లికార్జున తెలియ జేశారు. అదేవిధంగా కొల్లూరు మండల పరిధిలో సుమారు 30 ఎంపీఐ రిజిస్ట్రే షన్ పక్రియ జరిగింది. ఈకార్యక్రమం లో విఆర్ఓ రవికుమార్, డిజిటల్ అసిస్టెంట్స్, ఆయా మండలం విఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## చందోలు పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా టి అనిల్ కుమార్



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: చందోలు పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా టి అనిల్ కుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతం లో చుండూరు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ బదిలీపై ప్రస్తుతం చందోలు పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్క డ పని చేసిన ఎస్ఐ రాజశేఖర్ బదిలీపై వేమూరు కు వెళ్లారు.

## జనశక్తిగా బలపడుతున్న బాపట్ల జనసేన



బాపట్ల, మేజర్‌న్యూస్:బాపట్ల నియోజకవర్గం, బాపట్ల పట్టణంలో అందరికీ సుపరిచితులు, సేవాతత్పరుడైనా తోట గోపీనాథ్ శుక్రవారం గుంటూరులోని జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు చేతుల మీదుగా జనసేన పార్టీలో తన అనుచరులు కొట్రా బసవ య్య, దండుప్రోలు కిషోర్, చింతా దుర్గాప్రసాద్, దండుప్రోలు బాల కోటేశ్వరరావు తో చేరారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసీకుమారి, కర్లపాలెం మండల అధ్యక్షులు గొట్టిపాటి శ్రీకృష్ణ, నవుబోతు తేజ, కారుమూరి అంజనేష్,చిలకల సురేంద్ర బాబు, పసుపులేటి మహేష్,కత్తి నాగలక్ష్మి, ఆకుల సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వెలుగొండ ప్రాజెక్ట్ త్వరగా పూర్తి చేయాలి: జనసేన ఇన్‌ఛార్జి కాశీనాథ్

తర్లుపాడు, మేజర్‌న్యూస్: వెనుకబడిన పశ్చిమ ప్రాంత ప్రజలకు వెలుగొండ ప్రాజెక్టు వరం లాంటిదని, దానిని త్వరితగతిన పూర్తి చేయాలని మార్కాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ పేర్కొన్నారు. వెలుగొండ ప్రాజెక్టు సాధన కోసం, మార్కాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ ఆధ్వర్యంలో పాదయాత్ర కార్యక్రమాన్ని మార్కాపురం నియోజకవర్గంలోని జనసేన పార్టీ కార్యాలయం నుండి ప్రారంభించారు. ఈ పాదయాత్ర పొదిలి మీదుగా కేకేమిట్ల మండలం, తర్లుపాడు మండలం, మార్కాపురం మండలాల మీదుగా వెలుగొండ ప్రాజెక్టు చేరుకుంటుంది. ఈ క్రమంలో తర్లుపాడు మండలానికి ఆరవ రోజుకు చేరుకుంది.ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని తర్లుపాడుకు చేరుకున్న ఇమ్మడి కాశీనాథ్‌కు తెలుగు తమ్ముళ్లు, జన సైనికులు ఘనస్వాగతం పలికారు. ముందుగా స్థానిక బస్టాండ్ సెంటర్లో జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించారు అనంతరం ఇమ్మడి



కాశీనాథ్ మాట్లాడుతూ వెనుకబడిన పశ్చిమ ప్రాంత ప్రజలు సాగునీరు, త్రాగునీరు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. 2019లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేపట్టి అనేక వాగ్దానాలు చేసి గద్దెనెక్కారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలపాలంటే తెలుగుదేశం, జనసేన పార్టీలు మద్దతు తెలిపిన అభ్యర్థులు గెలిచినట్లయితే రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన సాగుతుందని అన్నారు. ఆర్థిక నేరస్థుడు, అబద్ధాల బూటకపు ముఖ్యమంత్రిని, రానున్న ఎన్నికల్లో ఆ పార్టీని భూస్థాపితం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రం అభివృద్ధి పదంలో నడవాలంటే వైయస్సార్ పార్టీ అభ్యర్థులకు డిపాజిట్ రాకుండా చేయాల్సిన బాధ్యత ప్రతి ఓటర్‌పై ఉందన్నారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలంటేటిడిపి, జనసేన పార్టీలకు అధికారం కట్టబెట్టాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి కాశీనాథ్తో పాటు జిల్లా జనసేన పార్టీ నాయకులు సిరిగిరి శ్రీనివాసులు. ఎన్‌వి నగేష్, కాశీరామ్ సింగ్, మండల జనసేన పార్టీ నాయకులు జి.రత్నకుమార్, సిహెచ్ శ్రీనివాసులు, సువర్ణ, టిడిపి నాయకులు వెంకటయ్య, కాళంగి శ్రీనివాసులు అంగిరేకుల బాలకోటయ్య, ఈర్ల శ్రీనివాసులు, గోసు వెంకటేశ్వర్లు, ఈర్ల పెద్ద కాశయ్య, గౌతగట్ల సుబ్బయ్య, కాసిం వలి, మాబు బాషా, తదితరులు పాల్గొన్నారు.

## ఏ1 గ్లోబల్ కాలేజీ డైరెక్టర్‌గా మహమ్మద్ మసూద్ భేగ్ బాధ్యతలు స్వీకరణ

మార్కాపురం, మేజర్‌న్యూస్: సత్ప్రవర్తన, క్రమశిక్షణ, ఉన్నత విలువలు కలిగి ఉండడమే కాకుండా లండన్‌లో ఎమ్మెస్ ఉన్నత విద్యను పూర్తి చేసుకుని వచ్చిన అనంతరం ఏ వన్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలకు డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన మీర్జా మహమ్మద్ మసూద్ అలీ భేగ్‌కు ఉజ్వల భవిష్యత్తు ఉందని ఎమ్మెల్యే కే.పి.నాగార్జున రెడ్డి అన్నారు.ఏ వన్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ ఏఎంసీ చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీ బేగ్ కుమారుడు మహమ్మద్ మసూద్ అలీ భేగ్ డైరెక్టర్ గా ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి సమక్షంలో శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా మసూద్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే కేపీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ మాట్లాడుతూ పడిన పశ్చిమ ప్రాంతమైన మార్కాపురం ప్రాంతంలో సాంకేతిక విద్యా సంస్థను స్థాపించి సేవా దృక్పథంతో ముందుకు వెళ్తున్న డాక్టర్ షంషీర్ అలీబేగ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఆయన మసూద్‌కు సూచించారు. నూతన డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మసూద్



అలీ బేగ్‌ను ఏ వన్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపకులు మీర్జా ఉస్మాన్ బేగ్, ఎం.జాఫర్ అలీ భేగ్, వైసిపి యువ నాయకులు కుందూరు కృష్ణమోహన్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, రాష్ట్ర ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ డైరెక్టర్ మేడ వెంకట బద్రీనాథ్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ శ్రీధర్, వైసిపి నాయకులు మురారి వెంకటేశ్వర్లు, బచ్చు జనార్ధన్ తదితరులు అభినందనలు తెలిపారు.

## బాధ్యతగా పనిచేసే ఉద్యోగస్తులను గౌరవిస్తాం

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డికి గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయుల అవార్డును కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ చేతుల ద్వారా అందుకున్నందుకు స్థానిక పాఠశాలలో శుక్రవారం యంపిజే నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యంపిజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ నిరంతరం తమ భాద్యతలను గుర్తెరిగి పని చేస్తున్న ఉద్యోగులను యంపిజే గౌరవిస్తుందని, అలాగే ప్రజలను పీడించే ఉద్యోగస్తుల పట్ల యంపిజే ఖఠినంగా వ్యవహరిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో యంపిజే రాష్ట్ర కార్యవర్గ



సభ్యులు షేక్ అబ్దుల్ రసూల్, జిల్లా అధ్యక్షులు షేక్ ఖాశిం, జిల్లా సహాయ కార్యదర్శి పి.మహబూబ్ బాషా, ఉపాధ్యాయులు వీరారెడ్డి, జివిల్ రమేష్ పాల్గొన్నారు.

## ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు



కర్లపాలెం,మేజర్‌న్యూస్: ప్రతి శుక్రవారం పేదలకు సేవా కార్యక్రమాలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అబ్దుల్ కలాం ఫౌండేషన్ ప్రెసిడెంట్ పఠాన్ అహ్మద్ బాష అన్నారు.
కర్లపాలెంలోఅబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎం వి రాజుపాలెంలోని పేద వృద్ధులకు దుప్పట్లు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ వలి ,హైదరాబాద్ ఈసుబు ,షేక్ ఇబ్రహీం ,షేక్ హబీబ్ ,షేక్ జిలాని ,షేక్ బహదూర్ బాష వెంకటేశ్వర రాజు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

మార్కాపురం, మేజర్‌న్యూస్: వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం శుక్రవారం ఉదయం మార్కెట్ యార్డ్ ఆవరణలో ఘనంగా జరిగింది. ఏఎంసీ గౌరవ చైర్మన్‌గా కెపి నాగార్జున రెడ్డి, చైర్మన్‌గా డాక్టర్ మీర్జా షంషిర్ అలీ భేగ్, వైస్ చైర్మన్‌గా పానుగంటి మురళి,డైరెక్టర్లుగా డాక్టర్ ఎస్.కె మక్బూల్ బాషా, పిఎల్‌పి యాదవ్, ఐ.శారద, టి.ఆంజనేయులు, పేరూరి లక్ష్మీదేవి, ఎస్.కె. నూర్జహాన్, ఓర్సు పాటెమ్మ, వేశపోగు రాజు, కే.వసంతకుమారి, శ్రీరామ్ అంకమ్మ, చెక్క సత్యనా రాయణ, ఊటుకూరు సురేష్, కె.రమాదేవి, పిఏసిఎస్ చైర్మన్, జిల్లా అగ్రికల్చర్ మార్కెటింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, మున్సిపల్ చైర్ పర్సన్ బాల మురళీకృష్ణలు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా రూ.78 లక్షల నిధులతో నిర్మించనున్న ఏఎంసి నూతన కార్యాలయ భవనానికి ఎమ్మెల్యే కేపి నాగార్జున రెడ్డి, ఏఎంసీ చైర్మన్ డాక్టర్ ఎం.షంషీర్ అలీ బేగ్, డైరెక్టర్ల ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం ఎప్పటికప్పుడు కృషి చేయాలని సూచించారు. నూతన చైర్మన్



గా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో డాక్టర్ ఎం షంషీర్ అలీ భేగ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి సహకారంతో రైతుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ముఖ్యంగా రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధరను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. జగన్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా కొనసాగుతుందని అన్నారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కలలు కన్న గ్రామ అభివృద్ధి కోసం వైసిపి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రమాణ స్వీకారం చేసిన షంషీర్ అలీ భేగ్‌ను పార్టీ నాయకులు



కార్యకర్తలు పూల మాలలతో ముంచెత్తారు. వైస్ చైర్మన్ పానుగంటి మురళి, డైరెక్టర్లు డాక్టర్ మక్బూల్ బాషా, పిఎల్‌పి యాదవ్ ఈ.శారద, ఊటుకూరు సురేష్, వేసు పోగు రాజు, చక్కా సత్యనారాయణలను పలువులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కుందూరు కృష్ణమోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, యంపిపి పోరెడ్డి. అరుణా చెంచిరెడ్డి,రాష్ట్ర ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ డైరెక్టర్ మేడా బద్రినాథ్, ఎస్ ఆర్సీ లాబొరేటరీస్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏలూరి రామచంద్రా రెడ్డి, వైసిపి నాయకులు ఎస్.కె షేక్షావలి మయూరి కాసిం, బుదాల గురవయ్య, ఎం.ఉత్తమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపిలోనే బీసీలకు న్యాయం

## టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని,మాజీ ఎమ్మెల్యే కందుల



పొదిలి, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ అధికారంలోనే బీసీలకు న్యాయం జరిగిందని టిడిపి జిల్లా అధ్యక్షులు నూక సాని బాలాజీ, మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు. శక్రవారం స్థానిక సాయి కళ్యాణ మండపంలో పట్టణ మరియు మండల జయహో బిసి సదస్సు జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నూకసాని , కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించిందే బడుగు బలహీన వర్గాల కోస మన్నారు. నారా చంద్రబాబు నాయుడు బీసీల అభ్యున్నతికి పనిచేస్తున్నారని చెప్పారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బీసీలను



అన్ని రకాలుగా ఆదుకున్నామని బీసీ కార్పొరేషన్ ద్వారా లోన్లు, సబ్సిడీతో చేతివృత్తి పనిముట్లు అందజేశామన్నారు. ఇప్పటి వైసీపీ ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ నాయకులు అచ్చం నాయుడు , కొల్లు రవీంద్ర నీ అక్రమంగా అరెస్టు చేశారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో మార్కాపురం నియోజకవర్గంలోని బీసీలంతా ఏకమై తెలుగుదేశం పార్టీని మంచి మెజార్టీతో గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో పొదిలి మండల,పట్టణ తెలుగుదేశం నాయకులు, వివిధ గ్రామాల బీసీ నాయకులు పాల్గొన్నారు.

# కొండపిలో టిడిపి విజయానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

## – కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో దామచర్ల సత్య



మద్రిపూడి,మేజర్‌న్యూస్: కొండపి నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి డోలా బాలవీరాంజనేయస్వామి గెలుపుకోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి దామచర్ల సత్య పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని అయ్యవారిపాలెం, జువ్విగుంట, రావిల్లవారిపాలెం, సన్నమూరు, అంకేపల్లి, కూచిపూడి, వేమవరం,గార్లపేట గ్రామాల్లో ఆయన సుడిగాలి పర్యటన చేశారు.ఈ సంధర్భంగా ఆయా గ్రామాల కార్యకర్తలతో



ఆయన ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా దామచర్ల సత్య మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తు ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు.టిడిపి అధికారంలోకి వస్తే బాబు షూరిటీ,భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం ద్వారా ప్రజలకు పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయనున్నట్లు తెలిపారు.ఓటర్ జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన టర్లను ఓటరుగా నమోదు చేసేందుకు నాయకులు చొరవ చూపాలన్నారు.నియోజకవర్గ ప్రజలకు దామచర్ల కుటుంబం ఎప్పటికీ అండగా ఉంటుందన్నారు.కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా ఆదుకుంటామని హామీనిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వహక కార్యదర్శి యర్రమోతుల శ్రీనివాసులు,మండల కన్వీనర్ చేరెడ్డి నరసారెడ్డి,మాజీ జడ్పిటిసి తుల్లూరి నరసింహారావు,తెలుగురైతు అధికార ప్రతినిధి రేగుల వీరనారాయణ,నాయకులు బి ప్రభార్‌రావు,పసుపులేటి బాబు,కొమ్మినేని శ్రీనివాసరావు,ఎం సుబ్బారావు, లక్ష్మినారాయణ, రామబ్రహ్మం,నేరెళ్ళ శ్రీనివాసులు, లకులు, సుదాకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, వెంకటరెడ్డి, గుండపునేని వెంకటేశ్వర్లు,శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు అండ తెలుగుదేశం పార్టీ : ఎమ్మెల్యే స్వామి

## జయహో బీసీకి భారీగా హాజరైన పార్టీ శ్రేణులు

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ బీసీ సామాజిక వర్గానికి అండగా ఉంటుందని కొండేపి శాసనసభ్యులు డోలా బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. శుక్రవారం సింగరాయకొండలో మండల స్థాయి జయహో బీసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్థానిక పాకల రోడ్డు వద్ద నుండి కందుకూరు రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. కందుకూర్ రోడ్డు కూడలిలోని నందమూరి తారక రామారావు, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీసీలపై జరుగుతున్న అణిచివేతను తొలగించి బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని ఆయన గుర్తు చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం బీసీలకు 34శాతం రిజర్వేషన్ కల్పిస్తే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆ రిజర్వేషన్ను 24 శాతానికి తగ్గించిందన్నారు. బీసీల జాబితాలో ఉన్న 156 బీసీ కులాల అభివృద్ధి కొరకు తెలుగుదేశం ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలను మంజూరు చేస్తే వైసిపి ప్రభుత్వం అధికారంలో బీసీ కార్పొరేషన్ ను ముక్కలుగా విడగొట్టి బీసీల ఆర్థిక అభివృద్ధిని అనగదొక్కారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం బీసీలను అధికార భాగస్వాములు చేస్తే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వారిని అనగదొక్కారన్నారు. బీసీలను రాజకీయంగా ప్రోత్సహించేందుకు



తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో రాష్ట్రంలోనే అత్యంత ప్రసిద్ధిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ పదవిని యాదవ సామాజిక వర్గానికి కేటాయించామని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒక్క రెడ్డి సామాజిక వర్గానికి తప్ప మరెవ్వరికీ అవకాశం ఇవ్వలేదన్నారు. బీసీలు విదేశాలకు వెళ్లి విద్యను అభ్యసించేందుకు తెలుగుదేశం ప్రభుత్వం ఎన్టీఆర్ విదేశీ విద్య పథకాన్ని ప్రవేశపెడితే వైసిపి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చి ఆ పథకాన్ని రద్దు చేస్తుందన్నారు. బీసీలపై దాడులు నియంత్రించేందుకు బీసీలకు రక్షణగా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ రక్షణ చట్టాన్ని తీసుకువస్తుందన్నారు. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం అందిస్తామన్నారు. ఒక్కో మహిళలకు నెలకు 1500 రూపాయలను ప్రభుత్వం అందిస్తుందన్నారు.తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన వెంటనే రాష్ట్రంలో చదువుకుని నిరుద్యోగులుగా ఉన్న యువత కోసం ప్రభుత్వం




ద్వారా పూర్తిస్థాయిలో ఉద్యోగాలను భర్తీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు అడకాస్వాములు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేల్పుల సింగయ్య, మండల ప్రధాన కార్యదర్శి చీమకుర్తి కృష్ణ చైతన్య, నాయకులు మించల బ్రహ్మయ్య, సన్నిబోయిన మాలకొండయ్య, లీగల్సేల్ అధ్యక్షులు సన్నె బోయిన శ్రీనివాసులు నాయుడు, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కోనపురెడ్డి సుబ్బారావు, బక్క రమణారెడ్డి, పూడి రోసి రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షునిగా రవీంద్రనాథ్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులుగా సంతనూతలపాడు నియోజక వర్గానికి చెందిన గుంతోటి రవీంద్రనాథ్‌ని నియమించారన్నారు.



తనకి ఈ హోదాని కల్పించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డికి, బాలినేని శ్రీనివాసులరెడ్డికి, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు రేలా అమర్‌నాథ్ రెడ్డికి, రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి చైతన్యకి నూతనంగా నియమితులైన జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు రవీంద్ర నాథ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# వైసీపీ పాలనను భరించలేకే టిడిపిలోకి

- తిరగలదిన్నెలో 90 కుటుంబాలు టిడిపిలో చేరిక
- వడ్డెపాలెంలో 50 కుటుంబాలు టిడిపిలో చేరిక
- కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించిన డాక్టర్ ఉగ్ర



పామూరు, మేజర్ న్యూస్ : వైసీపీ ప్రభుత్వ అరాచక పాలనను భరించలేక వైసీపీ నుంచి పెద్ద ఎత్తున టిడిపిలో చేరుతున్నారని మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి స్పష్టం చేశారు. తిరగలదిన్నె గ్రామంలో 90 కుటుంబాలు, వడ్డెపాలెంలో 50





కుటుంబాలు వైసిపి వీడి టీడీపీలోకి శుక్రవారం సాయంత్రం చేరారు. పార్టీలో చేరిన వారికి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ రాష్ట్రాన్ని కాపాడుకోవాలనే సదుద్దేశంతో స్వచ్ఛందంగా ప్రజలు టిడిపిలో చేరుతున్నారన్నారు. ప్రతి కార్యకర్తకు కష్టమొస్తే తాను ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, లక్ష్మి నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, పువ్వాడి రామారావు, అరెకొండ హరిప్రసాద్, బాలబ్రహ్మం, గురుబ్రహ్మం,యిర్రి కోటిరెడ్డి, షేక్. గౌస్ బాషా, బొట్ల నాగార్జున, బత్తుల నాగేశ్వరరావు, మన్నం రమణయ్య, పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగుళూరు), గుంటుపల్లి శ్రీనివాసులు, పిస్ రంతుల్లా, ఖాజా రంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

# నగర సమస్యలను పట్టించుకునే నాథుడే లేడు

## 15వ డివిజన్‌లో 79వ రోజు జనచైతన్య యాత్ర



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని 15వ డివిజన్‌లో జనచైతన్య యాత్ర దిగ్విజయంగా కొనసాగుతోంది. డివిజన్ అధ్యక్షులు మర్రిపూడి ఉదయ్, ఉపాధ్యక్షులు ఉంగరాల సాయి ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను తెలుసుకోవడం లో భాగంగా జనచైతన్య యాత్ర 79వ రోజు డివిజన్ పరిధిలోని కాలనీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ 15వ డివిజన్‌లో వివిధ ప్రాంతాల్లో పర్యటించి పలు సమస్యలను గుర్తించడం జరిగిందని, ముఖ్యంగా సరైన డ్రైనేజీ వ్యవస్థ లేవకపోవడం, ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని, అకారణంగా పెన్షన్లు తొలగించడం వంటివి, ఉపాధి దొరకటం లేదని మా దృష్టికి వచ్చాయని తెలిపారు. వీటిని సంబంధిత అధికారులు దృష్టికి తీసుకుని పోయి వారికి న్యాయం జరిగేలాగా చూస్తామని జనసేన నాయకులు స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేనపార్టీ కార్య దర్శులు మొహమ్మద్ యూనిస్, చనపతి రాం బాబు, కళ్యాణ్ ముత్యాల, కృష్ణ పెన్నా ప్రాంతీయ సభ్యురాలు బొందిల బొందిల శ్రీదేవి,ఒంగోలు నగర సంయుక్త కార్యదర్శి తన్నీరు ఉష, 3వ డివిజన్ అధ్యక్షులు షేక్ ముంతాజ్, 28వ డివిజన్ అధ్యక్షులు కోట సుధీర్, 21వ డివిజన్ అధ్యక్షురాలు వాసుకి నాయుడు, కార్యక్రమాల కమిటీ సభ్యులు బొందిల మధు, తిరుమలశెట్టి నాని, 25వ డివిజన్ ఉపాధ్యక్షులు చెన్ను నరేష్, జనసేన నాయకులు వినుకొండ అనిల్, వీర మహిళలు ఉంగరాల సాయి, మర్రిపూడి మాధవి, అనూష తదితరులు పాల్గొన్నారు.

# మెగా డిఎస్సీ పేరుతో యువతను మోసం

## తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్ వినూత్న నిరసన



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మెగా డిఎస్సీతో యువతను జగన్ ప్రభుత్వం నిలువునా మోసం చేసిందని తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్ నేతలు మండిపడ్డారు. మెగా డిఎస్సీ పేరుతో దగా చేసిన జగన్ సర్కారుకి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఒంగోలు నగరంలోని బాపూజీ కాంప్లెక్స్ నందు తెలుగుయువత, టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జగన్ మోసం తీరుని ఎండగడుతూ చెవిలో పువ్వులు పెట్టుకుని వినూత్న రీతిలో నిరసన చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు ముత్తాన శ్రీని వాసరావు మాట్లాడుతూ 20 రోజుల్లో నోటిఫికేషన్ వస్తుంటే ఇప్పుడు డిఎస్సి నోటిఫికేషన్ పేరుతో యువతను మోసం చేయడం చాలా దారుణం అన్నారు. ఇన్ని సంవత్సరాలు నిద్రపోతా ఈరోజు జగన్ రెడ్డి మేలుకోవటం చాలా విడ్డూరంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు టి. రవితేజ, నగర యువత అధ్యక్షులు నల్లమోతు రమేష్, కొత్తపట్నం మండల అధ్యక్షులు పిన్నిక దేవప్రసాద్ పాల్గొన్నారు.

# ప్రత్యేక హోదాకై ఢిల్లీలో దద్దరిల్లిన షర్మిల ధర్నాలో శ్రీపతి సతీష్, విజయ్

ఒంగలు, మేజర్‌న్యూస్ : ఏపీకి ప్రత్యేక హెూదా కోసం ఢిల్లీలో వైఎస్ షర్మిల చేపట్టిన ధర్నాలో ప్రకాశం జిల్లావాసులు పాల్గొన్నారు. ఈ మహాధర్నాలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్, రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శి చిలకా విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ రాబోయే ప్రభుత్వం కేంద్ర రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అనూహ్య విజయం సాధించబోతుందని రాహుల్ గాంధీ ప్రధాని అయి ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హెూదా, విభజన చట్టంలో హామీలన్నీ నెరవేర్చి తీరుతామని వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను కాపాడుతామని నిరుద్యోగ యువతకు అనూహ్యమైన జాబ్ క్యాలెండర్లు విడుదల చేయబోతామని జోష్యం వ్యక్తం చేశారు.



# బీసీ భవన్‌కు ఎంపీ నిధులు విడుదల

## బిసీ సంఘం నేతలు మాగుంటకు కృతజ్ఞతలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా కేంద్రమైన ఒంగోలులో బీసీ భవన్ ఏర్పాటుకు ఎంపీ ల్యాడ్స్ నుండి రూ.50 లక్షల రూపాయలు మంజూరు చేసిన ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డికి బీసీ నేతలు పాటికల పూడి జయరామ్, బంక చిరంజీవి కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాటికలపూడి జయరామ్, బీసీ సంక్షేమ సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్షుడు బంక చిరంజీవి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రెండు దశాబ్దాలుగా బీసీ భవన్, బీసీ హాస్టల్లకు సొంత భవనాలు లేవన్నారు. బీసీ భవన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసినప్పటికీ, స్థల సమస్య, నిధుల లేమి కారణంగా బీసీ భవన్ ఆగిపోయిందన్నారు. ఈ నేపథ్యంలో బీసీ భవన్‌కు స్థలాన్ని అలాగే నిధుల్ని కేటాయించాలని ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాస్‌రెడ్డిని, ఎంపీ మాగుంట శ్రీనివాస్‌రెడ్డిని కోరామన్నారు. ఎంపీ ల్యాడ్స్ నుండి 50లక్షల రూపాయలను కేటాయిస్తూ మాగుంట శ్రీనివాసరెడ్డి అంగీకార ఉత్తర్వులు ఇచ్చారన్నారు. బీసీ భవన్ నిర్మాణానికి ఎంపీ ల్యాడ్స్ నుండి నిధులు కేటాయించిన మాగుంట శ్రీనివాస్ రెడ్డికి, స్థలం మంజూరుకు సర్వ చూపిన బాలినేని శ్రీనివాస్ రెడ్డికి జయరామ్, చిరంజీవిలు కృతజ్ఞతలు తెలిపారు.

# పేరుకే ప్రకాశం అభివృద్ధిశూన్యం : రాయపాటి జగదీష్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా ఏర్పడి 55 సంవత్సరాలు అయినప్పటికీ పేరులో ఉన్న ప్రకాశం జిల్లాలో లేకుండా పోయిందని విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు రాయపాటి జగదీష్ విమర్శించారు. శుక్రవారం సంఘ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. వెలిగొండ ప్రాజెక్టు ఎప్పుడు వస్తుంది, పశ్చిమ ప్రకాశం ఎప్పుడు వికసిస్తుందన్నారు. ఆ ప్రాంతంలో ఎమ్మెల్యేలు అభివృద్ధి కన్నా భూ కబ్జాలు చేయటం మీదే దృష్టి పెట్టారు ప్రకాశం జిల్లా విశ్వ విద్యాలయం విషయంలో రాష్ట్ర మంత్రులు ప్రతి సంవత్సరం చేస్తూనే ఉన్నారు. 55 సంవత్సరాలు అయింది ఇప్పటికీ రామాయపట్నం పోర్టు కేంద్ర ప్రభుత్వం ప్రకాశం జిల్లాకిస్తే చాతగాని ప్రకాశం జిల్లా ప్రజా ప్రతినిధులు నెల్లూరు పట్టణానికి ఇచ్చారు. ట్రిబుల్ ఐటీ నిర్మాణం చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు. త్వరలో ప్రకాశం జిల్లాలోని మార్పు మొదలవు తుందని తెలిపారు. ఇకనైనా ప్రజాప్రతినిధులు అభివృద్ధి మీద దృష్టి పెట్టి ప్రకాశం జిల్లాలో విద్యార్థి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ముందుకు పోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థి జేఏసీ జిల్లా అధ్యక్షులు కార్తీక్ ప్రధాన కార్యదర్శిలు కర్ణాకర్ కృష్ణ సూర్య అశోక్ కుమార్ అరుణ్ రాము శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో నూతన కమిషనర్ విస్తృత పర్యటన

## డంపింగ్ యార్డ్ సందర్శన, పారిశుధ్య పనులు పరిశీలన



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగర పాలక సంస్థ కమిషనర్ మేడికొండ జస్వంత్‌రావు శుక్రవారం ఒంగోలులో విస్తృతంగా పర్యటించారు. నగరంలో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. ముందుగా గుంటూరు రోడ్, కర్నూల్ రోడ్, కొత్తపట్నం బస్ స్టాండ్, కొప్పోలులో పనుల పరిశీలన అనంతరం గుత్తికొండవారి పాలెంలోని డంపింగ్ యార్డ్‌ను సందర్శించారు. పెళ్లూరు ప్రాంతాలలో ఒంగోలు నగరపాలక సంస్థ కార్మికులు నిర్వహించు చున్న పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. నగరంలోని కాలువలలో సిల్ట్‌ను తొలిగించడం, రోడ్లపై చెత్త లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని, ఒంగోలు నగరపాలక సంస్థ శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. ప్రజల ఆరోగ్య దృష్ట్యా పారిశుధ్య పనులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని తెలియచేశారు. కమిషనర్‌తో పాటు యం.హెచ్.ఒ మనోహర్ రెడ్డి, శానిటరీ సూపర్వైసర్ పిచ్చయ్య, శానిటేషన్ వర్కర్స్ పాల్గొన్నారు.

# 33/11కె.వి విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించిన ఆమంచి





మార్టూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో నూతనంగా నిర్మించిన 33/11కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ చీరాల మాజీ శాసన సభ్యులు పర్చూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమంచి కృష్ణమోహన్ మాట్లాడుతూ మార్టూరు పరిసర ప్రాంతాల్లో కరెంటు సమస్యల దృష్ట్యా ఈ ప్రైమ్ ఏరియాలో కరెంట్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మార్టూరు పేరుకే గ్రామ పంచాయతీ గానీ ఒక మున్సిపాలిటీకి ఉండవలసిన అన్ని అర్హతలు గ్రామానికి ఉన్నాయని అన్నారు. అన్ని వనరులు కలిగిన ప్రదేశం, మార్టూరు పరిసర ప్రాంతాల్లో మంచి పంట పొలాలు పరిశ్రమలు తగిన నీటి వనరులు పుష్కలంగా సమృద్ధిగా ఉన్నాయన్నారు. కేవలం 50-60 అడుగుల లోతులోనే నీటి అందుబాటు ఉంటుంది. అలాగే రెండు జాతీయ రహదారుల మధ్య ఉంటుంద న్నారు. ఇలాంటి ప్రదేశాన్ని అటు ప్రభుత్వము గానీ ఇటు స్థానిక ప్రజలు గాని అణువైన కార్యకలాపాలు సాగిస్తే ఇంకా గొప్పగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.

ఏడిఈ సురేంద్రబాబు మార్టూరు వచ్చినప్పటి నుండి విద్యుత్ సమస్యలు తగ్గుముఖం పట్టాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆమంచి కృష్ణమోహన్‌తో పాటుగా మార్టూరు గ్రామ సర్పంచ్ భూక్యా సునీతాభాయ్, మార్టూరు గ్రామ ఉపసర్పంచ్ కాకోలు రామారావు, మార్టూరు మండల పరిషత్ అధ్యక్షురాలు భూక్యా శాంతి భాయ్, మార్టూరు మండల జెసిఎస్ కన్వీనర్ గర్నెపూడి రవి చందు, మార్టూరు మండల కన్వీనర్ పఠాన్ కాలేశావళి, జిల్లా ప్రధాన కార్యదర్శి కాకోలు వెంకటేశ్వర్లు, బాపట్ల జిల్లా వక్ఫ్ బోర్డ్ సెక్రెటరీ గడ్డం మస్తాన్‌వలి, మండల యస్ .సి సెల్ కన్వీనర్ అట్లూరి సుకుందరావు,బొబ్బేపల్లి పి.ఎసి.యస్ అధ్యక్షులు ఉప్పలపాటి అనీల్‌చౌదరి, కారుచోల సుల్తేమాన్, కొలలపూడి మాజీ జడ్.పి.టిసి తాటి వెంకట్రావు, దేగర్ల ముడి సర్పంచ్ జంపాని వీరయ్య చౌదరి, యద్దనపూడి మండల జెసిఎస్ కన్వీనర్ ధూళిపాళ్ల వేణు, బొల్లాపల్లి సర్పంచ్ నార్నె సింగారావు, రామ్ బూరగ , జెట్టి ప్రేమ్ కుమార్, పోపూరి చందు, అద్దంకి డి.ఈ మస్తాన్ రావు, మార్టూరు విజయేంద్ర, కన్స్ట్రక్షన్ ఏఈ, కన్స్ట్రక్షన్ డిఇ, తదితర అధికారులు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు, సోషల్ మీడియా సైనికులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు వరం: ఎంపీడీవో సుకుమార్

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని ఇమ్మడి చెరువు సచివాలయ పరిధిలో ఎంపీడీవో తాతపూడి సుకుమార్ పర్యవేక్షణలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా పీహెచ్సీ డాక్టర్స్ సచివాలయ పరిధిలోని ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. కొంతమందిని మెరుగైన వైద్యం కోసం కొంతమందిని రిఫర్ చేయడం జరిగింది. ఎంపీడీవో తాతపూడి సుకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని వాటిలో జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు వరం లాంటిదని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ డాక్టర్స్, మండల పరిషత్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ షేక్ ఖాదర్ బాషా, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, బోర్ మెకానిక్ మునిరాజ్, శేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.



## సంజీవిని అనాధ వృద్ధాశ్రమానికి వనిత కిట్టి పార్టీ చేయూత



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని వనిత కిట్టి పార్టీ ప్రతినిధులు గిద్దలూరులోని పిఆర్ కాలనీలో సంజీవిని అనాధ వృద్ధాశ్రమంలో విద్యార్థులకు వృద్ధులకు వనిత కిట్టి పార్టీ సభ్యులు ఆశ్రమంలో ఉండే వారికి బట్టలు నిత్యవసర వస్తువులు ఫ్రూట్స్ స్వీట్స్, అన్నదాన కార్యక్రమం చేయడం జరిగినది. సంజీవిని అనాధ వృద్ధాశ్రమానికి మా వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని వనిత కిట్టి పార్టీ ప్రతినిధులు తెలిపారు. సంజీవిని ఆశ్రమం నిర్వాహకులు మాట్లాడుతూ వనిత కిట్టి పార్టీ సభ్యులు మా ఆశ్రమానికి రావడం చాలా సంతోషంగా ఉంది. వనిత కిట్టి పార్టీ సభ్యులు మా ఆశ్రమానికి సపోర్ట్ చేస్తున్నందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి వనిత కిట్టి పార్టీ సభ్యులు శ్రీదేవి, సుజాత, సూరే భాగ్యలక్ష్మి, కోటిరత్నం, కళ్యాణి, వసంత, సంజీవిని ఆశ్రమం నిర్వాహకులు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ ధర్నాలో కైపు వెంకటకృష్ణారెడ్డి



దర్శి, మేజర్‌న్యూస్: ఢిల్లీ నగరంలో ఆంధ్ర భవన్ వద్ద ప్రత్యేక హెూదా-ఆంధ్రుల హక్కుదీక్షకు ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డితో పాటు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ మెంబర్ డా.ఎన్ రఘువీరా రెడ్డి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితులు గిడుగు రుద్రరాజు, మాజీ ఎంపీ కేవీపీ రామచంద్ర రావు, ఏఐసిసి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సమన్వయకర్త కొప్పుల రాజుగా, ఏఐసిసి కార్యదర్శి మాజీ కేంద్ర మంత్రి జెడి శీలం, రాష్ట్ర మీడియా చైర్మన్ తులసి రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు లక్కరాజు రామారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి వెంకట కృష్ణ రెడ్డి, రాకేష్ రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు, సుంకర పద్మశ్రీ, రాష్ట్ర నాయకులు ప్రకాశం జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి కైపు వెంకట కృష్ణారెడ్డి పాల్గొన్నారు. జిల్లా నుండి యువజన నాయకులు ప్రవీణ్ కుమార్, విజేష్ రాజ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## రామయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని హసనాబాద్ లో వైసీపీ గృహసారధి చిత్తలూరి వెంకటేశ్వర్లు తండ్రి చిత్తలూరి రామయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో దోర్నాల మండల వైసీపీ కన్వీనర్ ఘంటా రమణారెడ్డి, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మా యల్లేష్, మైనారిటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప సర్పంచ్ డి.రసూల్, సచివాలయ మండల కన్వీనర్ గుండారెడ్డి రమణారెడ్డి, సచివాలయం-1 కన్వీనర్ షరీఫ్, చిత్తలూరి నేమిలయ్య తదితరులు ఆయన మృతదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మట్టి ఖర్చుల నిమిత్తం ఉపసర్పంచ్ దూదేకుల రసూల్ 10 వేల రూపాయల ఆర్థిక సహాయం ఆయన భార్యకు అందజేశారు.

## ఆత్మీయ సమావేశానికి విచ్చేసిన ఇంచార్జ్ దద్దాలకు అపూర్వ స్వాగతం



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: కనిగిరి వైసీపీ నూతన ఇంచార్జ్‌గా ఎన్నికైన డాక్టర్ గద్వాల నారాయణ యాదవ్ ఆత్మీయ పరిచయ కార్యక్రమాన్ని వెలిగండ్ల మండల కేంద్రంలో అట్టహాసంగా నిర్వహించారు. జడ్పిటిసిల సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రమణ తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో వెలిగండ్ల మండలంలోని వైసీపీ శ్రేణులు వైసీపీ ఇన్చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ కు ఘన స్వాగతం పలికారు. ముందుగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించి అనంతరం ర్యాలీగా సభ ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జడ్పిటిసిల సంఘం జిల్లా అధ్యక్షులు గుంటక తిరుపతిరెడ్డి మాట్లాడుతూ యువకులకు ప్రాధాన్యత ఇచ్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో ఎమ్మెల్యేలుగా ఎక్కువమంది యువతను ముందుకు తీసుకురావడం జరిగిందని అందులో భాగంగా యువకుడు విద్యావంతుడైన వెలిగండ్ల మండల వాసి అయిన దద్దాల నారాయణ యాదవ్‌కు కనిగిరి ఇన్చార్జిగా వైఎస్ఆర్ పార్టీకి ఇవ్వడం పట్ల అత్యధికంగా పాల్గొని ఆయనకు స్వాగతం పలికారు.

## బదిలీపై వెళ్తున్న ఎస్ఐ నాగరాజుకు సత్కారం



వేమూరు(భట్టిప్రోలు), మేజర్‌న్యూస్: వేమూరు ఎస్సైగా విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళుతున్న ఎస్ఐ నాగరాజును పలువురు వైసీపీ నాయకులు సత్కరించారు. ఎస్ఐ నాగరాజు విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందారని గుర్తు చేశారు. కార్యక్రమంలోమాజీ ఎంపీపీ దాసరి ముత్తయ్య,గుమ్మడి వీరబాబు, మంత్రయ్య,బుజ్జి,రమేష్ తదితరులు ఉన్నారు.

## తూతు మంత్రంగా మండల సమావేశం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ప్రజలు తమ గ్రామాల అభివృద్ధికి సహకరిస్తారని నమ్మి ఓట్లు వేసిన ప్రజలు నమ్మకాన్ని ప్రజా ప్రతినిధులు ఒమ్ము చేశారు. మండలంలో జరిగిన అభివృద్ధి, జరగాలిసిన అభివృద్ధి గురుంచి సమావేశంలో చర్చించాల్సి ఉండగా అవి ఏమి ప్రజా ప్రతినిధులు కు పట్టిన పాపాన పోలేదు. యంపిపి సుంకర సునీత అధ్యక్షతన శుక్రవారం మండల సర్వ సభ్య సమావేశం శుక్రవారం జరిగింది. ప్రజా సమస్యలపై ప్రస్థావించిన దాకలాలు లేవు. వేసవి సమిపిస్త తరుణంలో మంచినీటిపై ప్రస్థావించిన దాకలు లేవు. ఇప్పటికే కొన్ని గ్రామాలకు ఎన్.ఎ.పి వాటర్ రావటం లేదు. రేపు వేసవిలో తాగు నీటి కోసం ఎంత ఇబ్బంది పడాలో అని ప్రజలు భయాందోళనలకు గురి అవుతున్నారు. సగం పైగానే అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరు కాలేదు. మండల సమావేశం నకు కోరం లేకపోవడంతో ఒకటికి రెండు సార్లు ఫోన్ చేసి పిలిపించుకొని సమావేశం నిర్వహించారు. 11గంటలకు సమావేశం అని షెడ్యూల్‌లో చెప్పినప్పటికి ఒంటి గంట వరకు సభ్యులు హాజరు కాలేదు. యంపిటిసి సభ్యులకు ఫోన్లు చేసుకొని మినిట్స్ బుక్ లో సంతకాలు చేయించుకొని తూతు మంత్రంగా సమావేశం నిర్వహిం చారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలంలోని నర్రావారిపాలెం గ్రామమునకు చెందిన గొట్టిముక్కల రాజుకు సీఎం రిలీఫ్ ఫండ్ 4.00.000 నాలుగు లక్షలు మంజూరు అయ్యాయి. బాపట్ల శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ ఉపసభాపతి కోన రఘుపతి ఈ చెక్కును గొట్టిముక్కల రాజుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లావుల ఏడుకొండలు, అక్కల నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యస్‌టియు మండల శాఖ అధ్యక్షునిగా జాన్ శామ్యూల్



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల యస్ టి యు మండల శాఖ అధ్యక్షునిగా మార్కాపురం జాన్ శామ్యూల్ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమం సీపీఐ కార్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా పి. దేసానాయక్,ఎన్నికల పరిశీలకునిగా పూర్ణయ్య, ముఖ్య అదితిగా రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షునిగా ఏర్రయ్య వ్యవహరించారు. ముందుగా వీరి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్రయ్యా మాట్లాడుతూ ప్రభుత్వం డియస్‌సి నోటిఫికేషన్‌లో ఆపోరెంటేస్ విధానం పునారుద్దరించుకోడం చాలా దారుణం అన్నారు.ప్రభుత్వం రివర్స్ పరిపాలనా విధానం జరుగుతుందన్నారు.అప్పటి రాష్ట్ర అధ్యక్షులు కత్తి నరసింహారెడ్డి 5 రోజుల నిరాహార దీక్ష ఫలితంగా అప్రంటేస్ విధానం రద్దు చేయడం జరిగిందన్నారు. దీనిని మరల పునరుద్ధరించడం శోచనీయం అన్నారు. దీనికి యస్‌టియు పూర్తిగా వ్యతిరేకిస్తుంది అన్నారు.దీనిని ఆపకపోతే ఉద్యమానికి సిద్దం అని హెచ్చరించారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని రాలసిన బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ నూతన కార్యవర్గంలో అధ్యక్షునిగా జాన్ శామ్యూల్, గౌరవ అధ్యక్షులు బి.సామ్యేలు, ప్రధాన కార్యదర్శి సుబ్రమణ్యం, ఆర్థిక కార్యదర్శి సురేంద్ర, ఉపాధ్యక్షులు కాశయ్య, మహిళా ఉపాధ్యక్షులు నయోమి, కార్యదర్శి కోటేశ్వరమ్మ, మహిళ కార్యదర్శి రోజా, జిల్లా కౌన్సిలర్ హనుమంతరావులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి శ్రీనివాస్, మండల కార్యదర్శి బాణాల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత బొడ్డు శ్యామ్ ప్రసాద్ మృతి



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని అల్లూరు గ్రామానికి చెందిన బొడ్డు శ్యాంప్రసాద్ మాస్టర్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు రాష్ట్ర బిజెపి యువమోర్చ ట్రెజరర్ బొడ్డు కృష్ణ చైతన్య తెలిపారు.వీరి అంత్యక్రియలు శనివారం సాయంత్రం నాలుగు గంటలకు అల్లూరు నత్తల వారి పాలెం గ్రామంలో అంతిమయాత్ర నిర్వహించినట్లు తెలియజేశారు.

## సమన్వయంతో అభివృద్ధికి కృషి చేస్తా: ఎంపీడీవోగా కే.నరసింహారావు



కొమరోలు, మేజర్‌న్యూస్: కొమరోలు మండల ఎంపీడీవోగా కే.నరసింహారావు శుక్రవారం నాడు బాధ్యతలు చేపట్టారు. గతంలో ఉన్న ఎంపీడీవో ఎన్నికల సందర్భంగా బదిలీపై గుంటూరు జిల్లాకు వెళ్లడంతో గుంటూరు జిల్లాలో పెదకూరపాడులో ఎంపీడీవోగా పని చేస్తున్న నరసింహారావు కొమ రోలు కు బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులతో సమన్వయంగా కలుపుకొని మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలియజేశారు. సిబ్బంది అందరూ కూడా ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా ఎలక్షన్ కమిషన్ నిర్దేశించిన పనులను ఎప్పటికప్పుడు చేపడుతూ అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన అందరికీ అందజేయడంతో జిల్లా అభివృద్ధిలో మండలాన్ని ఏమాత్రం వెనుక భాగంలో ఉండకుండా చేసేలా అందరం కలిసి సమన్వయంతో పని చేసుకుంటూ మండల అభివృద్ధికి కృషి చేద్దామని ఆయన తెలియజేశారు. మండల పరిషత్ పరిధిలో సమస్యలేమున్న ప్రజాప్రతినిధులైన, ప్రజలైన తన దృష్టికి తీసుకు వచ్చినట్లయితే తన పరిధిలో ఉన్నంతవరకు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలియజేశారు.

# కొండపి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి చూపిస్తా

- ఇప్పటి వరకు టీడిపి ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి సూన్యం
- లక్ష్మీనరసింహ స్వామి ఆలయానకి వెళ్ళే బిటి రోడ్డుకు శంఖుస్థాన చేసిన మంత్రి సురేష్
- తీరిన 40 సంవత్సరాల మండల ప్రజల కల



మర్రిపూడి,మేజర్‌న్యూస్: నియోజకవర్గ ప్రజలు తనను ఆదరిస్తే కొండపి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని రాష్ట్ర పురపాలక,పట్టనాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు.శుక్రవారం స్థానిక మర్రిపూడి నుండి పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం ,ఎస్టీ కాలనీ వరకు రూ.8.5 కోట్లతో నూతనంగా నిర్మించనున్న బిటిరోడ్డుకు ఆయన శంఖుస్థాపన చేశారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ 40 ఏళ్ళుగా లక్ష్మి నరసింహ స్వామి కొండకు బిటి రోడ్డు ఏర్పాటు చేయాలనే మండల ప్రజల కల నేటితో తీరిందనానరు.రానున్న లక్ష్మీనరసింహస్వామి తిరునాళ్ళ నాటికి తారురోడ్డు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అటవీశాఖ అధికారుల అనుమతి వచ్చిన వెంటనే కొండపైకి రోడ్డు ఏర్పాటు చేసే బాధ్యత తాను తీసుకుంటున్నాని హామీనిచ్చారు.కొండపి నియోజకవర్గ అభివృద్ధి కోసం సిఎం జగన్‌తో తాను మాట్లాడానని అందుకు ఆయన సానుకూలంగా స్పందించారన్నారు.భవిష్యత్తులో కొండపి నియోజవర్గ అభివృద్ధి బాధ్యత తాను తీసుకుంటానని చెప్పారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాలుగున్నర సంవత్సరాలలో ఎన్నో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని కొనియాడారు.ఇప్పటి వరకు టిడిపి ఎమ్మెల్యేగా పనిచేసిన డోలా నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించారని విమర్శించారు.బిటి రోడ్డు శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చిన మంత్రి ఆదిమూలపు సురేష్‌కు వైకాపా నాయకులు ఘన స్వాగతం పలికారు.అనంతరం పూలమాలలు వేసి,శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా అవతరణ దినోత్సవం సంధర్భంగా ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళర్పించారు.కార్యక్రమంలో ఎంపిపి వాకా వెంకటరెడ్డి,జడ్పీటిసి సుదారాణి వెంకట్రావ్,సర్పంచ్ కె భాస్కర్,మండల కన్వీనర్ దద్దాల మల్లికార్జునరావు,సీనియర్ నాయకులు బోదా రమణారెడ్డి,ఇనుకొల్లు పిచ్చిరెడ్డి,మాచేపల్లి నాగయ్య,బోగసముద్రం భాస్కర్‌రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్లు మాకినేని వెంకట్రావ్, బోగా భాస్కర్,ఎంపిటిసిలు,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గుజ్జుల సంజీవరెడ్డి,మాజీ ఎంపిపి కోవిలకుంట్ల నరసింహారావు,వాకా సుబ్బారెడ్డి,యూత్ పిచ్చిరెడ్డి,ఎస్సీ సెల్ నాయకులు మల్లాపురం నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# మచ్చలేని స్వచ్ఛమైన నాయకుడు

## –అక్రమ కేసులతో ప్రతిష్టను దెబ్బతీయలేరు

## –అధికార పార్టీ ధౌర్జన్యాలకు చమరగీతం తప్పదు

పర్చూరు, మేజర్‌న్యూస్: శాసన సభ్యుడు అయిన బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఏలూరి సాంబశివరావు మచ్చలేని స్వచ్ఛమైన నాయకుడు అని మండల టిడిపి అధ్యక్షుడు షేక్ షంషుద్దీన్ అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గ టిడిపి నాయకులు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా షంషుద్దీన్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా పర్చూరు నియోజక వర్గం ప్రశాంతంగా ఉందని, అరాచకాలు,



అలజడి, ధౌర్జన్యాలతో టిడిపి నాయకులు బయపడరని అన్నారు. ప్రజా సేవే లక్ష్యంగా ప్రజా సేవ చేస్తున్న ఎమ్మెల్యే ఏలూరిని తాకాలంటే ముందు కేడర్ను తాకాలని అన్నారు. ఏలూరిని అరెస్టు చేయాలని అక్రమాలకు పాల్పడుతున్నారని చెప్పిన నేతలకు ఏ దేవాలయంలోనైనా ప్రమాణం చేసే దమ్ముందా అని ప్రశ్నించారు. ఏలూరిపై గెలవలేమన్న భయంతో తాడేపల్లి పెద్దలు ప్లాన్ ప్రకారం ఒక వైసీపీ నేత కుట్రలకు పాల్పడుతున్నారని మండి పడ్డారు. కత్తుల, కర్రలు, కారంతో వచ్చిన వైసీపీ గూండా ఎక్కడని ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులు పోలీసులను ప్రశ్నించారు. దాడికి వచ్చిన వ్యక్తిని వదిలి ఫిర్యాదు చేసేందుకు వచ్చిన ఫ్యాక్టరీ యజమానులు, తెలుగుదేశం పార్టీ నాయకులపై కేసులు నమోదు చేయడం రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవడానికి నిదర్శనమన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, నిబంధన లను దుంగలో తొక్కి అధికార పార్టీకి వత్తాసు పలికిన అధికారులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని టిడిపి నాయకులు హెచ్చరించారు. ఈ సమావేశంలో కృష్ణ, శేష బ్రహ్మాచారి, కొరటాల సురేష్, గిరి, మల్లిఖార్జునరావు, దాసి కిరణ్, అజయ్, హుస్సేన్, జీవన్ తదితర నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రామాపురం బీచ్‌లో సంపూర్ణేష్‌బాబు సందడి

చీరాల, మేజర్ న్యూస్: యువ కథానాయకుడు సంపూర్ణేష్‌బాబు మండలంలోని రామాపురం బీచ్‌లో సందడి చేశాడు. స్థానిక ఫామ్ కోస్ట్ రిసార్ట్‌కు విచ్చేసిన హీరో సంపూర్ణేష్‌బాబును శుక్రవారం తాడివలస దేవరాజు మరియు డాక్టర్ భవానీ ప్రసాద్ లు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా తాడివలస దేవరాజు మాట్లాడుతూ చీరాల పరిసర ప్రాంతాలు షూటింగ్‌లకు అను కూలంగా ఉంటాయని, తక్కువ బడ్జెట్‌తో సినిమాను తీసే ప్రదేశాలు చీరాల, వాడరేవు సముద్ర తీరం వద్ద మెరుగుగా ఉన్నాయని అన్నారు. ప్రతిభ కల్గిన యువత సినిమా ఇండస్ట్రీ వైపు మక్కువ చూపుతున్నారని, చీరాల అభివృద్ధికి మీ వంతు పూర్తి సహకారం అందజేయాలని డాక్టర్ భవానీ ప్రసాద్, తాడివలస దేవరాజులు సంపూర్ణేష్‌బాబుతో అన్నారు.



# కరణం వెంకటేష్‌ను కల్సిన ఉడా ఛైర్మన్

చీరాల రూరల్, మేజర్ న్యూస్: నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కరణం వెంకటేష్ బాబును ఉడా ఛైర్మన్ సింగరాజు మీనాకుమారి మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఒంగోలులోని కరణం వారి నివాస గృహంలో శుక్రవారం ఒంగోలు ఉడా ఛైర్మన్ మీనాకుమారి కరణం వెంకటేష్ బాబును కలుసుకున్నారు. ఈ సందర్భంగా మీనాకుమారి కరణం వెంకటేష్‌బాబుకు మొక్కతో కూడిన కుండీని అందజేసి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.



# 4న దేవపాలనకు సాహితీ పురస్కారం

అద్దంకి, మేజర్ న్యూస్: జానపద కళాపీఠం అధ్యక్షులు డాక్టర్ యు దేవ పాలనకు ఈనెల నాలుగవ తేదీన పుట్టంరాజు బుల్లయ్య రామలక్ష్మమ్మల సాహితీ పురస్కారం - 2024 ఇవ్వనున్నట్లు ట్రస్ట్ అధ్యక్షులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, సాహితీ మిత్ర మండలి అధ్యక్షులు లక్కరాజు చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద గల మారం వారి సేవా సదన్ నందు ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. దేవ పాలన రాసిన రచనలలో వేట కొడవలి, విత్తనం శిరసెత్తాలి, బ్రతుకు బాట, జ్ఞాన పదం, చందలూరి గ్రామ చరిత్ర-1,2 లు ఉన్నాయన్నారు. కార్మికుల కర్షకుల పక్షాన తన కవితల్లో బలమైన గొంతుక వినిపించిన అభ్యుదయ వాది డాక్టర్ యు దేవ పాలన అని అన్నారు. పుట్టంరాజు బుల్లయ్య రామలక్ష్మమ్మల చారిటబుల్ ట్రస్ట్ సాహితీ పురస్కారాలు - 2023 లను వాడ్రేవు చిన్న వీరభద్రుడు, డాక్టర్ నాగ భైరవ ఆదినారాయణ, డాక్టర్ రేవూరి అనంత పద్మనాభరావు ముగ్గురు సాహితీవేత్తలకు అందజేయడం జరిగిందన్నారు.



# విద్యాబోధనలో నూతన విధానాల ద్వారా విద్యార్థుల ప్రగతికి బాటలు వేయాలి

మార్కాపురం, మేజర్‌న్యూస్: కొత్త కొత్త సాంకేతికతలను అందిపుచ్చుకుని తద్వారా విద్యార్థుల నైపుణ్యాలను, ఆసక్తులను గుర్తించి భోదనలో నూతన విధానాలను అవలంభించడం ద్వారా విద్యార్థుల ప్రగతికి బాటలు వేయాలని మార్కాపురం, పెద్దారవీడు, దోర్నాల, తర్లుపాడు మండలాల్లో పనిచేసే గణిత ఉపాధ్యాయులకు బాలికల ఉన్నత పాఠశాల మార్కాపురం నందు నిర్వహించే ఐసీటీ సిములేషన్స్ ట్రైనింగ్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ మార్కాపురం మండల విద్యాశాఖాధికారి తుంబేటి శ్రీనివాసులు పేర్కొన్నారు. రాబోయేది అంతా సాంకేతిక యుగమేనని, అట్టి వాటిని అందిపుచ్చుకోవడానికి ఇటువంటి కార్యక్రమాలు బాగా ఉపయోగపడతాయని కాబట్టి ట్రైనింగ్ ప్రోగ్రాం నందు నిర్వహించే క్లాసులు చక్కగా విని వాటిని తరగతి గదిలో ఇంప్లిమెంట్ చేసినప్పుడే సరైన ఫలితాలు సాదించవచ్చునని, ఆ దిశగా ప్రతీ ఉపాధ్యాయుడు తనను తాను మలుచుకుంటూ విద్యార్థుల ప్రగతికి దోహదపడాలని మార్కాపురం మండల విద్యాశాఖాధికారి రాందాస్ నాయక్ పేర్కొన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించి కార్యక్రమం చక్కగా జరపాలని బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి అభిలషించారు. ఈ ట్రైనింగ్ కార్యక్రమంలో ఫెట్ సిములేషన్స్, ఓ లాబ్స్, ఇంటరాక్టివ్ వీడియో ప్రిపరేషన్, ఏఐ టూల్స్, రోబో కంపాస్, జియోజీబ్రా, క్విజ్ పేపర్ మోడ్ మొదలయిన అంశాలలో ట్రైనింగ్ ఇస్తున్నట్లు కార్యక్రమ డీఆర్పీగా వ్యవహరిస్తున్న బాలుర ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయులు కాళంరాజు వేణుగోపాల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కాళంరాజు వేణుగోపాల్, కోటిప్రసన్న, సుబ్బారావు,శ్రీనివాస రెడ్డి, మారుతి కిరణ్ కుమార్, జ్యోతి, డీఆర్పీలుగా వ్యవహరిస్తుండగా మార్కాపురం, తర్లుపాడు, పెద్దరవీడు, దోర్నాల మండలాల గణిత ఉపాధ్యాయులు 76 మంది హాజరయ్యారు.



# శాంతిభద్రతలే ప్రథమ కర్తవ్యం

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని గ్రామాలలో శాంతిభద్రతలే తమ ప్రథమ కర్తవ్యం అని టంగుటూరు ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం టంగుటూరు నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ రానున్న ఎన్నికల దృష్ట్యా తనను టంగుటూరి ఎస్సైగా నియమించారని తెలిపారు. టంగుటూరు మండ లంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలాగనా కృషి చేస్తానాన్ని తెలిపారు. మండలంలో జూదము, కోడి పందాలు, బెల్టు దుకాణాలపై ప్రత్యేక నిఘా వేసి చట్టపరమైన చర్యలు తీసుకొని మండలంలో అసాంఘిక చర్యలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండలంలోని అధికారులు, రాజకీయ పార్టీ నాయకులు, ప్రజల సహకారంతో మంచి సేవలు అందించుటకు తన వంతు కృషి చేస్తానని ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు.



# వెలుగొండ ప్రాజెక్ట్ మహా ధర్నాలో బీజేపీ నాయకులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ యర్రగొండపాలెంలో వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేయాలని చేపట్టిన మహాధర్నాలో గిద్దలూరు బీజేపీ అసెంబ్లీ నాయకులు జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజ నేయులు పాల్గొన్నారు. గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపిసెట్టి ఉదయ్ శంకర్, జిల్లా కార్య వర్గ సభ్యులు ముప్పూరీ శ్రీనివాసులు, గిద్దలూరు పట్టణ మైనార్టీ అధ్యక్షులు ఎస్.కె.ఖాదర్ వలీ, గిద్దలూరు అసెంబ్లీ ఎస్ మోర్చా ఇంఛార్జి బండారి జయ ప్రసాద్ పాల్గొన్నారు.



# టంగుటూరి ప్రకాశం పంతులు గొప్ప మహానీయుడు

## - వైకాపా జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి

మార్కాపురం, మేజర్‌న్యూస్: టంగుటూరి ప్రకాశం పంతులు మహానీయుడని ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు, మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి అన్నారు. జిల్లా అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒంగోలు వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి వర్యులు మేరుగ నాగార్జునతో కలసి టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశ స్వతంత్రం కోసం విరోచితంగా పోరాటాలు చేసి బ్రిటిష్ వారి తుపాకీ ఎదురులేని గొప్ప ధైర్యసిలి ప్రకాశం పంతులని జంకె వెంకట రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పాల్గొన్నారు.



## ఈ ఈ మెరిట్ టెస్ట్ పరీక్ష ఫలితాలు విడుదల

అద్దంకి, మేజర్ న్యూస్: ఎడ్యుకేషనల్ ఎపిఫని సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 1వ తేదీన ఆన్లైన్లో జరిగిన ఈ ఈ మెరిట్ టెస్ట్ ప్రిలిమ్స్ పరీక్ష ఫలితాలను శుక్రవారం విడుదల చేశారు. పట్టణంలోని రోటరీ కార్యాలయం నందు జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ కన్వీనర్ పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి వివరాలు వెల్లడించారు. ఏడవ తరగతి విద్యార్థులు 6089 మంది విద్యార్థులు హాజరు కాగా అందులో 40 శాతం పైగా మార్కులు సాధించిన 1864 మంది, పదవ తరగతి విద్యార్థులు 8583 మంది హాజరు కాగా అందులో 40 శాతం పైగా మార్కులు సాధించిన 2372 మంది విద్యార్థులు చొప్పున మొత్తం 4236 మంది విద్యార్థులు మెయిన్స్ పరీక్షకు అర్హత సాధించారని తెలిపారు. మెయిన్స్ కు అర్హత సాధించిన విద్యార్థుల వివరాలను ఆన్లైన్లో వెబ్ లింకుల ద్వారా తెలుసుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా మెయిన్స్ పరీక్షకు అర్హత సాధించిన వారందరికీ అభినందనలు తెలిపారు. అదేవిధంగా మెరిట్ టెస్ట్ రాయటానికి విద్యార్థులను ప్రోత్సహించిన విద్యాశాఖ కమిషనర్ సురేష్ కుమార్, ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ ప్రతాప్ రెడ్డి, డైరెక్టర్ పార్వతి, మెరిట్ టెస్ట్ కన్వీనర్ వి ఎస్ సుబ్బారావు మరియు జిల్లా విద్యాశాఖ అధికారులకు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. ఈనెల 8వ తేదీన మెయిన్స్ పరీక్ష రాయవలసి ఉన్న నేపథ్యంలో అవగాహన కొరకు ముందుగా 6వ తేదీన మాక్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మాక్ టెస్ట్ మరియు మెయిన్స్ పరీక్షలు అనేవి కోడ్ తంత్ర సాంకేతికత ద్వారా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల శాఖ ఆన్లైన్ ప్రొక్టరింగ్ పద్ధతిని ఉపయోగించి నిర్వహించబడతాయన్నారు. మెయిన్స్ పరీక్ష నందు ఆన్లైన్ పరీక్ష నిబంధనలకు అనుగుణంగా పరీక్ష రాసి 50 శాతం పైగా మార్కులు సాధించిన వారికి మాత్రమే మండల, జిల్లా మరియు రాష్ట్రస్థాయిలో బహుమతుల ఎంపికకు పరిగణించబడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యూ దేవ పాలన, చిన్ని మురళీకృష్ణ, మహమ్మద్ రఫీ, ఉన్నారు



## జల్‌జీవన్ మిషన్‌తో ప్రతి కుటుంబానికి సురక్షిత మంచినీరు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః ప్రతి కుటుంబానికి సురక్షిత మంచినీరు అందించాలనే సంకల్పంతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జల్‌జీవన్ మిషన్ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నాయని ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం చీమకుర్తి మండలంలోని తొర్రగుడిపాడు సచివాలయ పరిధిలోని ఎస్సీ కాలనీలో జల జీవన్ మిషన్ క్రింద రూ.26 లక్షలతో చేపటుతున్న తాగునీటి పైప్‌లైన్ నిర్మాణానికి ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు చేతుల మీదగా భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి గృహానికి మంచినీటి కుళాయిని ఏర్పాటు చేసి సురక్షిత మంచినీరు అందించి తద్వారా ప్రజారోగ్య పరిరక్షణకు, అలాగే నీరు వృధా కాకుండా సంరక్షించి భావితరాలకు నీటి కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యద్దనపూడి సుబ్బయ్య, నాగరాజు, వెంకటేశ్వర్లు, సుధాకర్, క్రిష్ణమూర్తి, సచివాలయ సిబ్బంది, వైఎస్సార్‌పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎంఇఎఫ్)ఆధ్వర్యంలో 'తేళ్ల మహాలక్షమ్మ' కు ఘనసన్మానం

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి గురుకుల పాఠశాలలో సూపరిటెండెంట్‌గా పనిచేస్తున్న తేళ్ల మహాలక్షమ్మకు గణతంత్ర్య దినోత్సవంనాడు కలెక్టరు దినేష్



కుమార్ చేతుల మీదగా ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. శుక్రవారం చీమకుర్తి గురుకుల పాఠశాల ఆవరణలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎంఇఎఫ్) ఆధ్వర్యంలో గురుకుల పాఠశాల సూపరిటెండెంట్ తేళ్ల మహాలక్షమ్మను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు బొంతా ఏసుదాసు, జిల్లా ఎంఇఎఫ్ నాయకులు యాకోబు మాష్టరు, స్కూల్ ప్రిన్సిపాల్, జిల్లా ఎంఇఎఫ్ అదనపు కార్యదర్శి ఎల్.కోటేశ్వరరావు, పాఠశాల కమిటీ చైర్మన్ రోశయ్య, ఎంఇఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి.ప్రకాష్, ఎంఇఎఫ్ జిల్లా లీగల్ అడ్వైజరు పి.బాబు, ఎంఆర్‌పియస్ మండల నాయకులు సాల్మన్, జడా విజయ్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నిర్మలా కాన్వెంట్ విద్యార్థులకు రాష్ట్ర స్థాయిలో ప్రధమ స్థానం

పొదిలి,మేజర్‌న్యూస్ : స్థానిక నిర్మలా కాన్వెంట్ విద్యార్థులకు రాష్ట్ర స్థాయిలో జరిగిన ఆంగ్ల ప్రసంగం పోటీల్లో ప్రథమ స్థానం పొందారు. పాఠశాలలో ఇంగ్లీషు మీడియంలో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులు జెన్నీఫర్, సుదీప్తి టోస్ట్ మాస్టర్ కాంపిటీషన్‌లో రాష్ట్ర స్థాయిలో ప్రదమ స్థానంలో నిలిచారు. వీరికి నిర్వాహకులు అద్వైత్ స్కిల్ ఎండి అజయ్‌కుమార్, హెచ్ఆర్ బూక్యా వెంకటేష్‌నాయక్, జీవన్‌కుమార్, నిర్మలా కాన్వెంట్ కరస్పాండెంట్ సిస్టర్ రూబీ, మరియు హెడ్‌మిస్ట్రెస్ సిస్టర్ రాణి, రీజనల్ మేనేజర్ దేవఫాల్, మరియు స్పోకెన్ ఇంగ్లీషు ఉపాధ్యాయురాలు సంతోషి లతలు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## విద్యార్థి విభాగం రాష్ట్ర,జిల్లా అధ్యక్షులను కలిసిన ఏలూరి

కొనకనమిట్ల,మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు పోను గుంట చైతన్య,జిల్లా అధ్యక్షులు రేలా అమర్నా, ద్రెడ్డిలను శుక్రవారం జిల్లా విద్యార్థి విభాగం జనరల్ సెక్రటరి ఏలూరి సంజీవరెడ్డి కలిశారు.ఈ సందర్భంగా విద్యార్థులంతా జగనన్నకు అండగా ఉన్నారని తెలిపారు.



## నూతన ఎస్ఐగా షేక్ అబ్దుల్ రహిమాన్ బాధ్యతలు

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణ నూతన ఎస్సైగా షేక్ అబ్దుల్ రహిమాన్ శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ సమస్య, శాంతిభద్రతలను పరిరక్షణకు తన శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. అలాగే అసాంఘిక కార్యక్రమాలు ఎక్కడైనా జరిగితే తక్షణం తమకు గానీ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. పట్టణ ప్రజలు కూడా పోలీసు వారికి సహకరించాలని తెలిపారు.



## జగనన్న కోసం మేము సైతం

కొనకనమిట్ల,మేజర్‌న్యూస్ : కొనకనమిట్ల, పొదిలి మండలాల నుంచి వైసీపీ విద్యార్థి విభాగం కార్యదర్శి ఏలూరి సంజీవరెడ్డి, ఆధ్వర్యంలో ఒంగోలు బయలుదేరి వెళ్ళారు. అక్కడ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో జగనన్న కోసం మేము సైతం కార్యక్రమంలో బాగంగా సిద్ధం కార్యక్రమం నిర్వహిస్తున్నారు.



జండా ఊపి కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, మండల కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, కామసాని వెంకటేశ్వరరెడ్డి, మండలపు శ్రీనివాసరెడ్డి, సూరవరపు పెద్ద వెంకటరెడ్డి, సిమెంటు కొట్టు నాగిరెడ్డి, మండల సేవాదళ్ అధ్యక్షులు వర్షం ఫిరోజ్, విద్యార్థులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## కిట్స్‌లో పర్సనాలిటీ డెవలప్మెంట్‌పై అవగాహన

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల లో శుక్రవారం రోజున ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు గంప నాగేశ్వరరావుచే పర్సనాలిటీ డెవలప్మెంట్‌పై అవగాహన కార్యక్రమం కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ అన్న కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో




నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ అన్నా కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థులు మీ భవిష్యత్తు కొరకు ఉద్యోగం సంపాదించటం పరీక్షలలో ఎలా ప్రిపేర్ కావాలో జ్ఞాపకశక్తి పెంపొందించే విధంగా అవగాహన అందించడం జరుగుతుంది. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా గంప నాగేశ్వరావు హాజరై మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు వ్యక్తిత వికాసంపై సలహాలు, సూచనలు తెలియజేశారు. పరీక్షలలో విజయం సాధించడం, టిప్స్, జ్ఞాపక శక్తి పెంపొందించుకోవడం, ఉపాధి అవకాశాలు మొదలగు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగనాయకులు, కళాశాల ఏవో బి.ప్రభాకర్, కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పి.వి.అనిల్ కుమార్, వివిధ విభాగపు అధిపతులు డాక్టర్ జెవి అనిల్ కుమార్ , పి.రామ్మోహన్, కే.రాముడు, కే.కిషోర్ బాబు, ఏ.అమృతవల్లి, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను గెలిపించాల్సిన బాధ్యత మనందరిది

చీరాల, మేజర్‌న్యూస్: కేంద్రంలో మరియు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధి కారంలోకి తెచ్చు కోవాల్సిన బాధ్యత మనం దరిపై ఉందని నీలం శామ్యూల్ మోజెస్ పిలుపు నిచ్చారు. స్థానిక గడియార స్థంభం కూడలి వద్ద శుక్రవారం డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి శామ్యూల్ మోజెస్ కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నీలం శామ్యూల్ మోజెస్ మాట్లాడుతూ వైయస్ షర్మిలారెడ్డి కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి ప్రజలకు కాంగ్రెస్ పార్టీపై నమ్మకం పెరిగిందని అన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో ప్రత్యేక హోదా, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని నినదిస్తూ ఉద్యమం చేస్తున్నారని అన్నారు. వైయస్ షర్మిలమ్మ దీక్షకు మనమందరం సంఘీభావం తెలుపుదామని ఆహ్వానించారు. దేశానికి రాష్ట్రానికి కాంగ్రెస్ అధికారంలో సమన్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్య క్రమంలో అలిమ్ భాయ్, మణిబాబు, సుబ్బారావు తదితర నాయకులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలోని తొమ్మిదవ వార్డుకు చెందిన వంగివరపు సరళ అనారోగ్యంతో శుక్రవారం మరణిం చింది. విషయం తెలుసుకున్న వైఎస్ఆర్‌సిపి అద్దంకి నియోజకవర్గ ఇన్చార్జి పానెం హనిమిరెడ్డి సోదరులు నరసింహారెడ్డి స్థానిక నేతలతో కలిసి వెళ్లి మృతురాలి భౌతిక కాయానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆయన వెంట పట్టణ పార్టీ అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి, 9వ వార్డు కౌన్సిలర్ రత్నకుమారి, ధర్మవరపు భాస్కర్, నర్రావుల కొండలు, చిరంజీవి, చైతన్య కిషోర్, తదితరులు ఉన్నారు.



## గోశాలకు భూమి పూజ

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: పట్టణంలోని కొండేపల్లి రోడ్‌లో నూతన గోశాల ఏర్పాటుకు మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జున రెడ్డి శుక్రవారం ఉదయం భూమి పూజ నిర్వ హించారు. ఈ కార్య క్రమంలో మార్కాపురం మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, గోశాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# 345 మందికి వైద్య పరీక్షలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమంలో 345 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు మండల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ ప్రసాద్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా120 మందికి మందులు పంపిణీ చేసినట్టు తెలిపారు. 68 మందికి కంటి పరీక్షల నిర్మించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రకాశం జిల్లా డిపిఓ డాక్టరు వాణిశ్రీ ముఖ్యఅతిథిగా పాల్గొని వైద్య సిబ్బందికి తగిన సూచన, సలహాలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం సచివాలయం2 పరిధిలో విజయవంతంగా జరిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషలిస్ట్ డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి, మండల వైద్యాధికారి డాక్టర్ బాలాజీ అశోక్, వైద్య సిబ్బంది, టంగుటూరు పంచాయతీ సచివాలయం కార్యదర్శి నర్రా జగదీష్ బాబు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# నాన్న మీద ప్రేమతో... వైన్స్ షాప్‌కు నిప్పు



దర్శి, మేజర్‌న్యూస్: కన్న తండ్రిపై ఉన్న ప్రేమతో ప్రభుత్వ మద్యం దుకాణంలో యువకుడు పెట్రోల్ పోసి నిప్పు అంటించిన సంఘటన శుక్రవారం దర్శిలో చోటు చేసుకుంది. దర్శిలోని అద్దంకి రోడ్డులోని ప్రభుత్వ మద్యం దుకానికి పెట్రోల్ తీసుకొని వెళ్లి షాప్‌లో పెట్రోల్ పోసి నిప్పు అంటించారు. దీనితో ఒక్క సారిగా మంటలు చేలా రేగాయి. కంప్యూటర్ పరికరాలు కాలిపోయాయి. ఆ యువకుడుని షాప్ నిర్వాహకులు పట్టుకున్నారు. షాప్ సూపర్‌వైజర్ ఎందుకు నిప్పు అంటించావు అని అడగగా మాది ముండ్లమూరు మండలంలోని ఊళ్ళగల్లు గ్రామమని తన పేరు మోతుకూరి వంశీ కృష్ణ అని తన తండ్రి రోజు మద్యం సేవించి ఇంట్లో గొడవ పడుతున్నాడని, నాన్నను రోజు గొడవ ఏందని ప్రశ్నించగా జగన్ మందు తాగుతున్నని నాకు ఏమి అర్థం కావటం లేదని చెప్పాడని తెలిపారు. ఎన్నికల సమయంలో జగన్ మద్యం నిషేధం చేస్తానని చెప్పి చేయకపోవడం, కల్తీ మందు తాగి చాలా మంది ప్రాణాలు కోల్పోయారని కొంతమంది వివిధ రకాల జబ్బులతో బాధ పడుతున్నారని, నాన్న మీద ప్రేమతో పెట్రోల్ పోసి నిప్పు అంటించినట్లు చెప్పారు. వంశీని స్థానిక పోలీసలకు అప్ప చెప్పారు. సూపర్ వైజర్ బత్తుల రాంబాబు ఫిర్యాదు మేరకు ఎస్ఐ శివన్నారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సమస్యలు పరిష్కారానికి సమావేశం

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గంలో సమస్యలు పరిష్కారానికి మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసినట్లు జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ వ్యక్తి గత కార్యదర్శి సందిరెడ్డి నరేంద్ర రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమెల్యే, నియోజకవర్గం ఇంచార్జ్ శివ ప్రసాద్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎస్.పి, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, ఆర్.డబ్ల్యూ.ఎస్, హౌసింగ్, విద్యుత్ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొంటారని తెలిపారు. నియోజకవర్గం పరిధిలోని ప్రజలు ఈ అవకాశంను వినియోగించుకోవాలని కోరారు.

# హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోండి

## - యం.వి.ఐ రవికుమార్

దర్శి, మేజర్‌న్యూస్: ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ దరిస్తే మంచిదని ఏదయినా ప్రమాదం జరిగినప్పుడు రక్షణగా ఉంటుందని, కారు నడిపేటప్పుడు తప్పనిసరిగా సీట్ బెల్ట్ డ్రైవింగ్ చేయాలని దర్శి మోటార్



వెహికల్ ఇన్స్ పెక్టర్ రవి కుమార్ కోరారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం రవాణా శాఖ కార్యాలయం వద్ద నుండి గడియార స్థంభం సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యం.వి.ఐ రవికుమార్ మాట్లాడుతూ రహదారి భద్రత మన అందరి బాధ్యత అనే కార్యక్రమంను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడప రాదని, ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేసి ప్రాణాలు మీద తెచ్చుకోవద్దన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు తమ కుటుంబాన్ని గుర్తుంచు కోవాలి అన్నారు. రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తే కొంత మేర ప్రమాదాలు నివారించవచ్చు అన్నారు.

# రానున్న ఎన్నికల్లో సైకో ప్రభుత్వం ఓటమి ఖాయం

**- సమయం లేదు గెలుపు కోసం కష్టపడండి**

**- 72 రోజుల కష్టపడండి భవిష్యత్ మనదే**

**- టిడిపి మండల విస్తృత స్థాయి సమావేశంలో డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి**



పామూరు, మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికలలో కనిగిరి నియోజకవర్గంలో జెండా ఎగరవేసి టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మరల ముఖ్యమంత్రిగా చేసుకొని రాష్ట్రాన్ని కాపాడుకుందామని మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. పట్టణంలోని శేష మహల్ కాంప్లెక్స్ లోని టిడిపి కార్యాలయంలో టిడిపి మండల స్థాయి విస్తృత సమావేశం టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ సైకో వైసీపీ ప్రభుత్వం పై ప్రజలు విసిగి చెంది ఉన్నారన్నారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయి వైసీపీని బంగాళాఖాతంలో కలిపి టిడిపిని అధికారంలోకి తీసుకొద్దాం అని ప్రజలు ఎదురు చస్తున్నారన్నారు.ఎన్నికల సమయం దగ్గర పడిందని 72 రోజుల్లో ఎన్నికలు జరిగే అవకాశం ఉందని కష్టపడి టిడిపి అధికారంలోకి వచ్చేందుకు కృషి చేయాలని భవిష్యత్ మనదే అన్నారు. గ్రామస్థాయి నుంచి పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తాను ఎల్లవేళల అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు బొల్లా నరసింహారావు, బైరెడ్డి జయరామిరెడ్డి, గుంటుపల్లి దశరథ రాములు, ఆవుల నాగేశ్వరరావు, గుంటుపల్లి శ్రీనివాసులు, అడుసుమల్లి ప్రభాకర్, పువ్వాడి రామారావు,షేక్. గౌస్ బాషా, మోరుబోయిన గంగరాజు యాదవ్, పువ్వాడి వెంకటేశ్వర్లు(బెంగళూరు),ఉప్పలపాటి హరిబాబు,యారవ ప్రసాద్ రెడ్డి, పండిటి హరీష్, మన్నం రమణయ్య, దయంటే శివశంకర్, ఆరె కొండ హరిప్రసాద్, బైరెడ్డి నాగార్జున రెడ్డి, రెక్కల రమణారెడ్డి, చావా సుబ్బారావు, కమ్మ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రకేసరికి ఘన నివాళులు

కందుకూరు, మేజర్‌న్యూస్: 55వ ప్రకాశం జిల్లా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా కందుకూరులో ప్రకాశం పంతులు రోడ్డు లో ఉన్న ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు విగ్రహానికి ఆంధ్రకేసరి సేవాసమితి ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్ర కేసరి సేవా సమితి అధ్యక్షులు మంచిరాజు మురళీమోహన్ మాట్లాడుతూ బ్రిటిష్ తుపాకికి తన గుండెను చూపించిన ధైర్యశాలి, స్వాతంత్ర సమరయోధులు, ఆంధ్ర రాష్ట్రం తొలి ముఖ్యమంత్రి



ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు పేరుమీద 1970 సంవత్సరంలో ఒంగోలు జిల్లాని మహనీయుడు ప్రకాశం పంతులు పేరుమీద ప్రకాశం జిల్లా అని నామకరణం చేశారని అన్నారు. ప్రకాశం పంతులు లాంటి త్యాగమూర్తులను మనము ఎప్పుడూ గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర కేసరి సేవా సమితి అధ్యక్షులు మంచిరాజు మురళీమోహన్, ఆర్యవైశ్య మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు, జనార్ధన స్వామి ఆలయ చైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందం, ఆర్ వెంకటేశ్వర్లు, కాకర్ల రాజగోపాల్ రావు, ఏవి రావు, చలంచర్ల సుబ్బారావు, బీవీఎల్ఎన్ మూర్తి, ఇస్కాల మధుసూదన్ రావు,జిల్లెల్లమూడి వెంకటేశ్వర్లు, కందుకూరు శ్రీనివాసులు దీక్షితులు,రామచంద్రుని మల్లయ్య,కందుకూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు మన్నేపల్లి ప్రసాద్,గుడ్లూరు వెంకటేశ్వరరావు,గాదిరాజు నాగరాజు, బిజెపి నాయకులు ఘట్టమనేని హరిబాబు, ముప్పల భూషయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్ఐగా శివన్నారాయణ



దర్శి, మేజర్‌న్యూస్: అసాంఘిక కార్యక్రమాలు పాల్పడిన, ప్రోత్సహించిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుం టామని దర్శి ఎస్ఐ జి.శివన్నారాయణ అన్నారు. దర్శి ఎస్ఐగా జి.శివన్నారాయణ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. డి.సి.ఆర్.బిలో పనిచేస్తూ దర్శికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గొడవలకు పాల్పడితే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాధ్యతలు చేపట్టిన ఎస్ఐని పలువురు కలసి శుభాకాంక్షలు తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

అద్దంకి, మేజర్ న్యూస్: మండలంలోని నాగులపాడు గ్రామానికి చెందిన వేమనగల నిర్మల కు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 40000



రూపాయలు మంజూరు కాగా సంబంధిత చెక్కును ఇంచార్జ్ పానెం హనిమి రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారుని కుటుంబ సభ్యులకు శుక్రవారం అందజేశారు. సింగరకొండ రహదారిలోని వైఎస్ఆర్‌సిపి పార్టీ కార్యాలయం నందు జరిగిన ఈ కార్యక్రమంలో ఇన్చార్జి తో పాటు మండల పార్టీ కన్వీనర్ గుజ్జుల జగన్మోహన్ రెడ్డి, బీవీ కృష్ణారెడ్డి, అవిశన ప్రభాకర్ రెడ్డి ఉన్నారు.

# ఆసరా చెక్కులు పంపిణీ చేసిన బూచేపల్లి



కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలో నాలుగో విడత ఆసరా చెక్కులు శుక్రవారం స్థానిక మార్కెట్ యార్డ్ నందు మహిళలకు బూచేపల్లి కుటుంబ సమేతంగా పాల్గొని మాజీ శాసనసభ్యుడు బచేపల్లి శివప్రసాద్ రెడ్డి జెడ్పీ చైర్‌పర్సన్ వెంకాయమ్మ పంపిణీ చేశారు. ముందుగా బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి నియోజకవర్గానికి వైఎస్ఆర్‌సిపి చార్జిగా నియమితులైన తరువాత మొదటిసారిగా కురిచేడు మండలంలో ఆసరా కార్యక్రమంలో పాల్గొన్న ఆయనకు మహిళలు ఘనంగా కరతాల ధ్వనులతో పూలతో ఘనంగా స్టేజి మీదికి సుస్వాగతం పలికారు. ఆసరా కార్యక్రమంలో పాల్గొన్న బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ బూచేపల్లి కుటుంబంపై నమ్మకం ఉంచి దర్శి నియోజకవర్గానికి ఇన్చార్జి ఇచ్చిన వైయస్సార్ పార్టీ అధినేత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని సీఎం చేయాల్సిన బాధ్యత మహిళలదే అన్నారు. జగనన్న ప్రభుత్వంలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వారి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేనిని ఆయన తిరిగి ముఖ్యమంత్రి కావటానికి ప్రతి మహిళ నడుం బిగించాలని అప్పుడే రాష్ట్రంలో మహిళలకు తగిన గుర్తింపు లభిస్తుందని ఆర్థికంగా ఎదిగి ప్రతి ఇంటికి మహిళలే తల మాణిక్యాలు ఆ గలరని అన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా జగనన్న ఇచ్చిన మాట తప్పకుండా ఆసరాను అమలు చేశాడని ఏమిచ్చినా ఆయన రుణం తీర్చుకోలేవని అన్నారు. ఒంగోలు జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ దర్శి నియోజకవర్గ ప్రజలు తమ కుటుంబ సభ్యులని అందుకే ఇకనుంచి దర్శి లోనే శాశ్వత నివాసం ఉండాలని నిర్ణయించుకున్నాము. బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిని ఆదరించి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వచ్చాడు ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ, నుసుమ్ వెంకట నాగిరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ మేరువా సుబ్బారెడ్డి, మండల కన్వీనర్ ఎన్నాబత్తుల సుబ్బయ్య, లింగారెడ్డి, నారు శ్రీనివాస్ రెడ్డి, వీర గంధం కోటయ్య, కురిచేడు సర్పంచ్ కేసనపల్లి కృష్ణయ్య, పూట్ల వెంకటేశ్వర్లు, వైయస్సార్‌సిపి ఒంగోలు ప్రధాన కార్యదర్శి బోరి గొర్ల శ్రీను యాదవ్, ఒంగోలు బిసి సెల్ కార్యదర్శి అనుగొండ వెంకట్ నారాయణ వాల్మీకి, వైఎస్ఆర్‌సిపి పార్టీ మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, డ్వాక్రా గ్రూపు మహిళలు, ఉద్యోగస్తులు, గ్రామ వాలంటీర్లు అందరూ పాల్గొన్నారు.

# జిల్లా ప్రగతిలో అందరూ భాగస్వాములు కావాలి




ఒంగోలు, మేజర్‌న్యూస్: సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన ప్రకాశం జిల్లాలో సాధించాల్సిన లక్ష్యాలు ఎన్నో వున్నాయని, నేటి యువత లక్ష్యాలను నిర్ధేశించుకొని లక్ష్య సాధనకు కృషి చేయడంతో పాటు జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ అన్నారు. 55వ ప్రకాశం జిల్లా అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కలెక్టరేట్లోని స్పందన హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 2న ప్రకాశం జిల్లా అవతరణ దినోత్సవాన్ని చాలా గొప్పగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. 970వ సంవత్సరంలో నెల్లూరు, గుంటూరు, కర్నూలు జిల్లాలలోని సామజికంగా, ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాలను ఒకటిగా చేసి, ఈ ప్రాంతవాసి అయిన ఆంధ్ర కేసరి టంగుటూరి పకాశం పంతులు స్వాతంత్ర్య సమరంలో పాల్గొని చేసిన త్యాగాలకు, సేవలకు గుర్తింపుగా ఆయన పేరుతో ప్రకాశం జిల్లాగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్దే లక్ష్యంతో ఆనాడు ప్రకాశం జిల్లాను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ప్రకాశం జిల్లా అవతరణ తరువాత జిల్లా సాధించిన ప్రగతిపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆనాడు 56 మండలాలతో జిల్లా ఏర్పడగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనా సౌలభ్యం కోసం 2022లో ప్రతి పార్లమెంట్ పరిధిలో ఒక జిల్లాను ఏర్పాటు చేస్తూ, 3 రెవెన్యూ డివిజన్స్‌తో 39 మండలాలతో 14,322 చదరపు కిలో మీటర్ల వైశాల్యంతో రాష్ట్రంలో అతి పెద్ద జిల్లాగా ప్రకాశం జిల్లాను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 33 శాతం మేర అటవీ ప్రాంతం వుందని, 80 నుండి 82 శాతం మేర ప్రజలు వ్యవసాయం దాని అనుబంధ రంగాలపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. జిల్లాలో 4.47 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగనీరు అందించుటకు, 15.25లక్షల మంది ప్రజలకు తాగునీటిని సరఫరా చేయుటకు రూ.8,044 కోట్లతో వెలుగోడు ప్రాజెక్ట్ ను చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 5,974 కోట్ల రూపాయలను ఖర్చు చేయగా 2023 డిసెంబర్ మాసంలో రెండవ టర్నల్ నిర్మాణం కూడా పూర్తి చేసుకోవడం ఎంతో సంతోషదాయకమన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వలన జిల్లాలోని 4 నియోజక వర్గాల పరిధిలో సాగు నీరు, త్రాగు నీటి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. వాటర్ స్టోరేజి, పంపింగ్ పనులు 90 శాతం మేర పూర్తి కావడం జరిగిందని, 50 టీఎంసీ వరకు నీటిని నిల్వ చేసుకొనే సామర్ధ్యం ఏర్పడటంతో పాటు భూగర్భ జలాల మట్టాలు పెరిగే అవకాశం కలుగుతుందని, వెలుగోడు ప్రాజెక్ట్ నిర్మాణం ఒక మైలు రాయిగా చరిత్రలో నిలిచిపోతుందని కలెక్టర్ అన్నారు. దేశంలో ఎక్కడా లభించని చీమకుర్తి బ్లాక్ గెలాక్సీ గ్రానైట్ పరిశ్రమ ద్వారా జిల్లా ఎకానమీలో 20 శాతం మేర రాబడి వస్తున్నదన్నారు. జిల్లా పరిధిలో 4 నేషనల్ హైవే లు, ఒక ఎక్స్ ప్రెస్ హైవే రావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రకాశం పంతులు ముని మనవుడు టంగుటూరి సంతోష్ కుమార్‌ను, జిల్లా రెడ్ క్రాస్ సంస్థ మాజీ ఛైర్మన్ డా. చుంచు చలమయ్యను ఇండియన్ ఆర్మీలో హవల్దార్‌గా పనిచేస్తూ వీరమరణం పొందిన గని గాలయ్య సతీమణి గని వరలక్ష్మిను నాటక రంగ ప్రముఖులు పాటిబండ్ల ఆనందరావును రచయతల సంఘం అధ్యక్షులు పొన్నూరు వెంకట శ్రీనివాస్‌లను జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఘనంగా సన్మానించారు. అనంతరం జిల్లా అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ, క్విజ్, డ్రాయింగ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్ధులకు జిల్లా కలెక్టర్ మెమొంటోలను బహుకరించారు. తొలుత కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్ జెండాను ఎగురవేశారు. అనంతరం టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహానికి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీన, అసిస్టెంట్ కలెక్టర్ శౌర్య మన్ పటేల్, మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ మహబూబ్ బాషా, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీలత పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీన, అసిస్టెంట్ కలెక్టర్ శౌర్య మన్ పటేల్, మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ మహబూబ్ బాషా, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీలత, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్ధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలులో ఘనంగా 55వ ప్రకాశం జిల్లా అవతరణ దినోత్సవ వేడుకలు

### ప్రకాశం పంతులు విగ్రహానికి కలెక్టర్, ప్రజాప్రతినిధులు ఘన నివాళి



# బయో ఫ్లాక్ టెక్నాలజీ ద్వారా ఆక్వా సాగు అధిక దిగుబడి: జిల్లా కలెక్టర్



బాపట్ల మేజర్ న్యూస్ : తక్కువ ఖర్చుతో అధిక లాభాలు వచ్చేలా మత్స్య సాగుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం జిల్లా స్థాయి కమిటీ సమావేశం బాపట్ల జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వహించారు. జిల్లాలో 19 యూనిట్ల స్థాపనకు కమిటీ ఛైర్మన్, జిల్లా కలెక్టర్ ఆమోదముద్ర వేశారు.మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ చెప్పారు. బయో ఫ్లాక్ టెక్నాలజీ ద్వారా ఆక్వా సాగుకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. అధునాతన సాంకేతిక విధానంతో ఆక్వాసాగు అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఒక్కొక్క యూనిట్ రూ.50 లక్షలతో స్థాపించేందుకు పారిశ్రామిక ఔత్సాహికులు ముందుకు వచ్చారన్నారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా మత్స్యకారులకు ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు.తక్కువ ఖర్చు, పెట్టుబడులతో ఆదాయం మరింతగా పెరుగుతుందని వివరించారు.ఈ సమావేశంలో జిల్లా మత్స్య శాఖ అధికారి పి.సురేష్, ప్రకాశం జెడ్పి సీఈవో బి.జాలిరెడ్డి, డి ఆర్ డి ఏ పి.డి. సి.హెచ్.కృష్ణ, ఎల్ డి ఎం శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కార్డుదారులకు సక్రమంగా రేషన్‌ను పంపిణీ చేయాలి

## రేషన్ బియ్యం వాహనాన్ని తనిఖీ చేసిన జేసీ గోపాలకృష్ణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: కార్డుదారులకు సక్రమంగా రేషన్ బియ్యాన్ని అందజేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ సూచించారు. శుక్రవారం నగరంలోని దేవునిచేరువు ప్రాంతంలో రేషన్ బియ్యం సరఫరా వాహనాన్ని తనిఖీ చేశారు. కార్డుదారులకు సక్రమంగా రేషన్ ఇస్తు న్నారా....? లేదా...? అనే అంశాన్ని పరిశీలించారు. సకాలంలో కార్డుదారు లకు రేషన్‌ను అందజేయాలని ఆదేశించారు. జేసీ వెంట సివిల్స్ సప్లై అధికారి వుధయభాస్కర్, డిటి ఆర్‌విఎస్ కృష్ణమోహన్, ఫుడ్ ఇన్స్పెక్టర్ వూతకోలు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.




# టిడిపిని గెలిపించుకుందాం...ఒంగోలును అభివృద్ధి చేసుకుందాం

## వెంకటేశ్వర కాలనీలో 'జనం కోసం జనార్ధన్'కు విశేష స్పందన

ఒంగోలు, మేజర్‌న్యూస్ : టిడిపితోనే మనకు భవిష్యత్తు ఉంటుంది, వచ్చే ఎన్నికల్లో టిడిపికి పట్టం కట్టి వైసీపిని ఇంటికి సాగనంపాలని మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ సూచించారు. జనం కోసం జనార్ధన్, బాబు షూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమాన్ని ఒంగోలు నగరంలోని 50వ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలో నిర్వహించారు.

దామచర్ల జనార్ధన్ ఇంటింటికి వెళ్లి మహిళలు, యువతతో మాట్లాడి సమస్య లను తెలుసుకుంటున్నారు. డివిజన్‌లో మినీ మేనిఫెస్టో కరపత్రాలను అందజేసి తెదేపా అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాల గురించి వివరించారు. టిడిపిని గెలిపించుకుంటేనే మనకు భవిష్యత్తు ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మంత్రి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరావు, కామేపల్లి శ్రీనివాసరావు, కమ్మ వెంకటేశ్వర్లు, పి. వెంకటేశ్వరెడ్డి, బండారు మదన్, డివిజన్ అధ్యక్షులు చింతపల్లి రాంబాబు, తమిశెట్టి శ్రీను, షైక్ షబీర్, నిడమానూరి హనుమంతురావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళాశక్తిని మహాశక్తిగా చేయాలన్నదే ధ్యేయం: వేగేశన

కర్లపాలెం, మేజర్‌న్యూస్: జాతీయ తెలుగుదేశంపార్టీ, జనసేన పార్టీ ఆదేశాల మేరకు 'ఇంటింటికి తెలుగుదేశం మీ మాట - నా బాట కార్యక్రమం' బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో కర్లపాలెం మండలం ఎం.వి రాజు పాలెం గ్రామం 2 వ రోజు తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులతో కలిసి వెళ్లి టిడిపి, జనసేన ఉమ్మడి మినీ మేనిఫెస్టో ను మహిళామణులకు వివరించారు. అనంతరం తన గురించి వివరించే పుస్తకం, చీర, చేతి సంచి ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ సమాజంలో మహిళలు శక్తివంతులుగా ఎదగడానికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు చేసిన కృషిని ప్రముఖంగా చెప్పుకోవాలన్నారు. మరో రకంగా చెప్పాలంటే మహిళా సాధికారతకు నిలువెత్తు రూపం తెలుగుదేశం పార్టీనే అని అన్నారు.18 నుండి 59 సంవత్సరాల మహిళల ఖాతాలో నెలకు 1,500 రూపాయలు.తల్లికి వందనం పేరుతో 15,000 వేల రూపాయలు ఇస్తామని తెలిపారు.మహిళలకు దీపం పథకం కింద ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి ప్రత్యేకమైన సంక్షేమ పథకాలు ఉన్నాయన్నారు. తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రాగానే పూర్ టూ రిచ్ పథకం ద్వారా పేదలను రిచ్‌గా చేసేందుకు ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమములో తెలుగుదేశం పార్టీ నాయకులు భూపతిరావు, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, నక్కల వెంకటస్వామి, పిట్ల వసంతరెడ్డి, బొడ్డుకురి విజయ్స్ ,కట్టా సుజాత ,ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాషా ,మాజీ జడ్పీటీసీ గుంపుల కన్నయ్య ,దాస్ జనసేన పార్టీ శ్రీకృష్ణ, చిలకల సురేంద్ర, కార్యకర్తలు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు



# మాట తప్పని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి

## - నూరు శాతం ఎన్నికల హామీలు అమలు - మంత్రి ఆదిమూలపు సురేష్



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: జగన్మోహన్ రెడ్డి చేపట్టిన పాదయాత్రలో భాగంగా పేదరికం మహిళను గుర్తించి అప్పట్లో ఇచ్చిన వాగ్దానం అధికారం వచ్చిన తరువాత విడుదలవారీగా ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న వ్యక్తి మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కాదా అని రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు సురేష్ బాబు అన్నారు. శుక్రవారం సాయంత్రం జరుగుమల్లిలో జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో వైయస్సార్ ఆసరా నాలుగో విడత కార్యక్రమం ఏర్పాటు చేసిన సభా కార్యక్రమం వెలుగు ఏపిఎం ఎం.భాగ్యలక్ష్మి ఆదోని కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సభలో రాష్ట్ర మంత్రివర్యులు ఆదిమూలపు సురేష్ బాబు మాట్లాడుతూ 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు చూసి ఓర్చుకోలేక ప్రతిపక్షాలు బురద జరుగుతున్నారని మరోసారి గుర్తు చేశారు. తనకు కొండేపి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్తగా పోటీ చేసి గెలిచి రామని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశం మేరకు ఈ నియోజకవర్గంకు రావడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చేపట్టిన సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందినాయ లేవా ఒకవేళ అందకపోతే తెలుసుకొని మీతో పాటు నేను వస్తాను ప్రజల వద్దకు పాలన వెళ్దాం ప్రజల సమస్యను అడిగి తెలుసుకుందాం ప్రజలు ఓట్లు వేస్తేనే మళ్లీ మనకు అధికారం వస్తుంది లేకపోతే పచ్చ చొక్కాలకి ప్రభుత్వ పథకాలు పరిమితం అవుతాయని ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర మంత్రివర్యులు పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత అమ్మ ఒడి వైయస్సార్ ఆసరా గత ప్రభుత్వ పాఠశాలలో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పాఠశాల అధికారం వచ్చిన తర్వాత ప్రతి ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్‌గా మార్చిన ఘనత కూడా మన ప్రభుత్వానికి సాధ్యపడింది అన్నారు. అన్నమాట నిలబెట్టుకోవటం జగనన్న ముఖ్య ఉద్దేశం అని మరోసారి గుర్తు చేశారు రాబోయే ఎన్నికలు సమయం దగ్గర పడ్డాయని పార్టీ కార్యకర్తలు నాయకులు కలిసి మెలిసి జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ప్రతి మహిళలు జగనన్న ప్రభుత్వంలో లబ్ధి పొందిన ప్రతి మహిళ రాబోయే ఎన్నికల్లో మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఓట్లు వేసి గెలిపించవలసిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతరం గ్రూపు మహిళలకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు బెల్లం నిర్మల సత్యనారాయణ, మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్, జరుగుమల్లి ఉప సర్పంచ్ డి.అనిల్ కుమార్ రెడ్డి, స్థానిక సర్పంచ్ కె.పున్నారావు, వైస్ ఎంపీపీ పులి బిక్షాలు, డి.శంకర్ రెడ్డి, సిహెచ్ సురేష్, కె.మధు బాబు, పి.వేణుగోపాల్ పాల్గొన్నారు.

# పొదిలి సిఐగా బాధ్యతలు చేపట్టిన మల్లికార్జునరావు



పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలి నూతన సిఐగా డి మల్లికార్జునరావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా ప్రస్తుతం ఇక్కడ సిఐగా పనిచేస్తున్న కె.వి రాఘవేంద్ర ఒంగోలు ఎస్ బి కి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఒంగోలు దిశలో సీఐగా పనిచేస్తున్న మల్లికార్జునరావు పొదిలి సిఐగా బాధ్యతలు చేపట్టారు.

# రిజిస్ట్రేషన్ సేవలు మార్చాలి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: సాఫీగా జరుగుతున్నటువంటి రిజిస్ట్రేషన్ ప్రక్రియ కేంద్ర ప్రభుత్వ సంస్థ జాతీయ విజ్ఞాన సంస్థ (ఎన్ఐసి) రూపొందించిన సాఫ్ట్ వేర్ వద్దని హైదరాబాదుకు చెందిని సంస్థ అందించిన సాంకేతిక ఆధారంగా ప్రస్తుతం ప్రభుత్వము రిజిస్ట్రేషన్లు సాగుతున్నారు. కేవలం నిర్వహణ ఖర్చులు మాత్రమే భరించాల్సిన. ఎన్.ఐ.సి సేవలు వద్దని ప్రైవేటు సంస్థ సాఫ్ట్ వేర్ 35 కోట్ల ప్రభుత్వము ఖర్చు పెట్టి ఫ్రేమ్-2 విధానంలో దస్తావేజుల రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. కానీ ఫ్రేమ్ -02 పేరిట తీసుకొచ్చిన నూతన విధానంతో అమ్మకదారులు కొనుగోలుదారులను బాగా ఇబ్బంది పెడుతున్నారు 2023 ఆగస్టు నుండి రాష్ట్ర వ్యాప్తంగా



ఆన్లైన్ సేవలు రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన ఇప్పటికీ సమస్య పరిష్కారము కాకపోగా, క్రయ, విక్రయదారులకు సాంకేతిక సమస్యలతో పని ఎప్పుడు పూర్తి అవుతుందా అని దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు గంటల తరబడి ఎదురుచూస్తున్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ఆధార్ కార్డు వద్దంటున్నా క్రయ విక్రయాల సమయాలలో తప్పకుండా కావాలంటున్నారు. కనుక కేంద్ర ప్రభుత్వం చెప్పిన విధంగా ఆధార్ కార్డు లేకుండా క్రయ, విక్రయాల కొనసాగించాలి జాతీయ విజ్ఞాన సంస్థ రూపొందించిన పాత ప్రక్రియ ఎడిట్ ఆప్షన్ ఉన్నప్పుడు చిన్న పొరపాటు చిన్న పొరపాట్లు జరిగిన సరిదిద్దేవారు కానీ ఫ్రేమ్ -2 విధానంలో ఎడిట్ విధానం తొలగించటం వలన క్రయ విక్రయదారులు మరల దస్తావేజు తయారు చేయించుకోవలసి వస్తుంది. క్రయ, విక్రయదారులు ఇబ్బందులు లేకుండా పాత పద్ధతిలోనే రిజిస్ట్రేషన్‌ను కొనసాగించేలా లేదా కొత్త పద్ధతిలో పాత విధానం అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని గిద్దలూరు భారతీయ జనతా పార్టీ కోరుతుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు, నంద్యాల జిల్లా కిసాన్ మోర్చా ఇన్చార్జి పిడతల రమేష్ రెడ్డి, ప్రకాశం జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి దూదేకుల బాదుల్లా, రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యయన కమిటీ బీసీ కార్పొరేషన్ రాష్ట్ర కన్వీనర్ కేతిగుంట్ల సుబ్బరాయుడు, జిల్లా ఓబీసీ కార్యదర్శి నున్న వీర చక్రం, ఓబీసీ నాయకుడు డివి వరప్రసాద్ పాల్గొనడం జరిగింది.

# పారిశుద్ధ్యం పట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

## - మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్

కనిగిరి, మేజర్‌న్యూస్: పారిశుద్ధ్యంపై అలసత్వం వహిస్తే ప్రభుత్వ పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. శుక్రవారం 15వ వార్డు ప్రజల ఫిర్యాదు మేరకు ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ వార్డులో పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వార్డులో మురికితో దుర్వాసన వస్తుందని ప్రజలు తెలుపగా వెంటనే మున్సిపల్ కార్మికులను పిలిపించి అపరిశుభ్రంగా ఉన్న పరిసరాల్లో పరిశుభ్రం చేయించడం జరిగిందని అన్నారు. పట్టణంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అపరిశుభ్రమైన ప్రాంతాన్ని పరిశుభ్రం చేసి ప్రజలకు అందుబాటులో ఉండాలని పారిశుధ్యం పై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు మున్సిపల్, సచివాలయం శానిటరీ సెక్రెటరీలకు సూచించారు. సచివాలయం సిబ్బంది ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను తెలుసుకొని వెంటనే స్పందించి వారి సమస్యలను పరిష్కరించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మంచి కీర్తి ప్రతిష్టతలు తీసుకురావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్



చైర్మన్ మాణిక్య రావు, సచివాలయం శానిటరీ సెక్రటరీ సులోచన, వైసీపీ నాయకులు పెద్దన్న, మన్సూర్, సచివాలయం సిబ్బంది, మున్సిపల్ కార్మికులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణపై అవగాహన

అద్దంకి, మేజర్ న్యూస్: పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం నందు సెర్ఫ్ సంస్థ ఆధ్వర్యంలో పారిశుధ్య నిర్వహణపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. సెర్ప్ సంస్థ మరియు ఐటీసీ బంగారు భవిష్యత్తు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ జిల్లా కోఆర్డినేటర్ సిహెచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో తడి పొడి చెత్త ప్రమాదకర వ్యర్థాలపై అవగాహన కల్పించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు సక్రమంగా అమలు చేయడం ద్వారా గ్రామాలలో ప్రజలు ఆరోగ్యం మెరుగు పడుతుందని, ఆయుష్షు పెరుగుతుందని అన్నారు. ఎంపీడీవో జీవి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతిరోజు




గ్రామాలలో వ్యర్థాలను సేకరించి చెత్త సేకరణ కేంద్రాలకు తరలించాలని అన్నారు. అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమం పై అవగాహన పెంచుకొని పారిశుధ్యం మెరుగుపరచాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి హనుమంతరావు సెర్ఫ్ సంస్థ ట్రైనర్స్ బొల్లయ్య, ప్రదీప్, ఏసోబు మండలంలోని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, పారిశుధ్యం సంఘ సభ్యులు తదితరులు ఉన్నారు.

# పంచాయతీలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తాం

## - మీడియాతో నూతన కమీషనర్ ఉయ్యాల శ్రీనివాసరావు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణమంతా పర్యవేక్షించి నగర పంచాయతీకి ముఖ్య అవసరాలైన నీటి సదుపాయం, శానిటేషన్, ఎలక్ట్రిసిటీపై ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రయత్నిస్తానని చెప్పారు. ప్రస్తుతం నగర పంచాయతీ పరిధిలో శానిటేషన్ బాగుందని చెప్పారు. అలాగే



ప్రస్తుతం మున్సిపాలిటీలో కోతుల బెడద గురించి కమీషనర్ దృష్టికి తెచ్చిన విలేకరులు తప్పనిసరిగా కోతుల సమస్యపై దృష్టి సారిస్తామని గిద్దలూరు కమీషనర్ తెలిపారు. అలాగే ప్రజలు కూడా నీటి అవసరాల గురించి తనకి తెలిపితే పరిష్కారం దిశగా ప్రయత్నిస్తానని తెలిపారు.

# ఢిల్లీలో షర్మిల ధర్నాలో తిరుమల నాయుడు





గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కోసం ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల గళం ఎత్తారు. వైయస్సార్‌సిపి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అడగకపోయినా రాష్ట్రానికి స్పెషల్ స్టేటస్ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పిసిసి అధ్యక్షురాలు షర్మిల డిమాండ్ చేశారు. ఢిల్లీలో శుక్రవారం ధర్నా చేపడుతున్నారు. విపక్ష నేతల మద్దతు కోరారు. పార్లమెంట్‌లో ప్రత్యేక హోదా కోసం షర్మిల ధర్నా చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు నారు తిరుమల నాయుడు పాల్గొని దీక్షకు సంఘీభావం తెలియజేయటం జరిగింది.

## బాధ్యతలు స్వీకరించిన ఎస్సై సంపత్ కుమార్



దొనకొండ, మేజర్‌న్యూస్: స్థానిక పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సైగా సంపత్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. రానున్న ఎన్నికల దృష్ట్యా బదిలీలో భాగంగా దొనకొండకు వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ సైదుబాబు బదిలీపై పామూరుకి వెళ్లారు. ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి శాంతిభద్రతలు కాపాడుతానని రానున్న ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

## మౌలిక వసతుల కల్పనకు కృషి

- రోడ్డు పనులను పరిశీలించిన వైవి సాయికిరణ్



పామూరు, మేజర్‌న్యూస్: పంచాయతీ పరిధిలోని ఉన్న మౌలిక వసతుల కల్పనకు కృషి చేయడం జరుగుతుందని ఉపసర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్ అన్నారు. పట్టణంలోని ఇరువురు రోడ్డు వరకట్ట లైను మధ్యలో అంతర్గతంగా ఉన్న రహదారిని గ్రావెల్ రోడ్డుగా మార్చేందుకు జరుగుతున్న పనులను శుక్రవారం పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి వి.బ్రహ్మానంద రెడ్డి, 11వ వార్డు మెంబర్ ఇస్మాయిల్, సుధాకర్ పాల్గొన్నారు.

## నూతన సీఐను కలిసిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన దాసరి వెంకటేశ్వరరావును కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ప్రజా ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సంధర్భంగా పుష్పగుచ్ఛంతో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మెడికల్ బోర్డు మెంబర్ డాక్టర్ పెరుగు మురళీకృష్ణ, రాష్ట్ర మహిళా సెక్రెటరీ తమ్మనేని సుజాత, మున్సిపల్ వైస్ చైర్మన్ మాణిక్యరావు, కౌన్సిలర్ దేవరాజ్, వైసిపి నాయకులు దాసరి మురళీకృష్ణ, రామన బోయిన శ్రీనివాస్ యాదవ్, పెన్నా ఏడుకొండలు, వైసీపీ టౌన్ యూత్ అధ్యక్షులు డాక్టర్ నాయబ్ రసూల్, విజేత కళాశాల ప్రిన్సిపల్ అరుణోదర్, శ్రీహరి పాల్గొన్నారు.

## నూతన ఎస్సైగా కెవి కోటేశ్వరరావు



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల ఎస్సైగా కే.వీ.కోటేశ్వరరావు శుక్రవా రం నాడు బాధ్యతలు చేపట్టారు. గతంలో కొమరోలు మండల ఎస్సైగా పనిచేస్తున్న సుబ్బరాజు ప్రమోషన్‌పై సీఐగా గుంటూరు జిల్లాకు బదిలీ కావటంతో గుంటూరు జిల్లా వట్టిచెరుకూరులో పనిచేస్తున్న కెవి కోటేశ్వరరావు ఎన్నికల సందర్భంగా చేపట్టిన బదిలీలలో ప్రకాశం జిల్లాకు ఏర్పాటు చేయగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కొమరోలు ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించడం, ప్రధాన రహదారుల వెంట ప్రమాదాలు జరగకుండా సిబ్బంది సహాయంతో తగు చర్యలు చేపట్టడం, మండలంలో అసాంఘిక కార్యకలాపాలు ఏవైనా జరుగుతుంటే వాటిని కట్టడి చేయడం పైన దృష్టి పెడుతూ, మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ, మండల ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ మండల ప్రజలతో ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను కొనసాగిస్తానని తెలియజేశారు. అలాగే మండల ప్రజలు ప్రజా ప్రతినిధులు తమకు సహకరించి మండల శాంతిభద్రతల పరిరక్షణలో అందరం కలిసి ముందుకు పోదామని ఆయన పిలుపునిచ్చారు.

# 'మహిళా సాధికారితే ప్రభుత్వ లక్ష్యం'

జరుగమల్లి, మేజర్‌న్యూస్: స్వయం సహాయక సభ్యులలో ప్రతి మహిళను లక్షాధికారి చేయటమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పట్టణ అభివృద్ధి పూలపాలక శాఖ మంత్రివర్యులు ఆదిమూలపు సురేష్ బాబు పేర్కొన్నారు శుక్రవారం కొండేపి నియోజకవర్గం జరుగుమల్లి మండలం జరుగమల్లిలో నాలుగో విడత వైయస్సార్ ఆసరా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం వెలుగు ఏపిఎం ఎం.భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పట్టణ అభివృద్ధి, పూరపాలక శాఖ మంత్రివర్యులు ఆదిమూలపు సురేష్ బాబు పేర్కొన్నారు. తొలుత జ్యోతిని వెలిగించారు. అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి ఎంపీపీ బెల్లం నిర్మల సత్యనారాయణ చేతుల మీదుగా పాలాభిషేకం కార్యక్రమం మంత్రి రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్, జరుగుమల్లి ఉప సర్పంచ్ డి.అనిల్ కుమార్ రెడ్డి, మండల జెసిఎస్



కన్వీనర్ డి.రామచంద్రయ్య, స్థానిక సర్పంచ్ కె.పున్నారావు, వైస్ ఎంపీపీ పులి బిక్షాలు, డి.శంకర్ రెడ్డి, వి.నారాయణరెడ్డి, జిల్లా వెలుగు పీడీ, కొండేపి ఏరియా కోఆర్డినేటర్ పాల్గొన్నారు.

## అక్క చెల్లెమ్మలకు ఆసరా

కొండపి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని అక్క చెల్లమ్మల కుటుంబాలకు ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి ఆసరాగా నిలిచారాని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. ఆయన సోమవారం స్థానిక ప్రభుత్వ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన వైస్సార్ నాల్గో విడత చెక్కుల పంపిణిలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. వైయస్సార్ నాలుగో విడత ఆసరా పథకం ద్వారా, మండలంలో 887 గ్రూపులకు గాను 8848 మంది లబ్ధిదారులకు ఆరుకోట్ల 93 లక్షల 9వేలు రూపాయల లబ్ధిదారులకు చెక్కులను కొండపి వైఎస్ఆర్సిపి ఇన్చార్జి పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళ ఆసరా నగదును కుటుంబ



అభివృద్ధి కి ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి వసుంధర, ఏరియా కోఆర్డినేటర్ సనీత, యంపిడిఓ, కొండపి జెడ్పిటిసి మారెడ్డి అరుణకుమారి, వైసీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి డాకా పిచ్చిరెడ్డి, నాయకులు బొక్కిసం ఉపేంద్ర చౌదరి, అరికట్ల కోటిలింగయ్య, గొట్టిపాటి మురళి, వెంకటద్రిరెడ్డి, మండల నాయకులు, సర్పంచులు, ఏపీఎం, సిసియస్ విఓఎఎస్ డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## అధైరపడొద్దు... ప్రతి సమస్యను పరిష్కరిస్తా : మంత్రి ఆదిమూలపు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రతి సమస్య పరిష్కారంకు చేయటం కోసమే తాను ఈ నియోజకవర్గానికి రావడం జరిగిందని రాష్ట్ర మంత్రి ఆదిమూలపు సురేష్ బాబు అన్నారు. శుక్రవారం సాయంత్రం జరుగుమల్లి జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం కార్యాలయంలో ప్రజల సమస్యలను అర్జీ రూపంలో స్వీకరించారు. ఇచ్చిన ప్రతి అర్జీని పరిశీలించారు. ప్రజల సమస్యలను విన్నారు కార్యకర్తలు నాయకులు కలిసి మెలిసి ఉంటే ఎంత సమస్య అయినా పరిష్కరించుకోవచ్చని మంత్రివర్యులు పేర్కొన్నారు. ప్రజలు ఇచ్చిన అర్జీలను అక్కడికక్కడే ఉన్నత అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. అయితే కొంతమందికి హౌసింగ్ బిల్లులు రాలేదని మంత్రికి మొరపెట్టుకున్నారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే బిల్లులు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులకు సమాచారం అందించారు.



ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెల్లం నిర్మల సత్యనారాయణ, మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన మనోహర్, సర్పంచ్ కే.పున్నారావు, జరుగుమల్లి ఉప సర్పంచ్ డి అనిల్ కుమార్ రెడ్డి, దావగూడూరు సర్పంచ్ రామ్మూర్తి, నర్సింగోలు వైసీపీ యువ నాయకుడు పి.వేణుగోపాల్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయవృత్తి ఆదర్శం: డిప్యూటీ డిఇఓ చంద్రమౌళీశ్వర్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయ వృత్తిలో విధులపట్ల అంకితభావంతో పనిచేసి విద్యాభివృద్ధి కోసం కృషిచేసిన పాపేసంపంతులు ఉపాధ్యాయుల అందరికీ ఆదర్శప్రాయుడని మార్కాపురం డివిజన్ ఉపవిద్యాశాఖ అధికారి ఏ.చంద్రమౌళీశ్వర్ అన్నారు. శుక్రవారం మండలంలోని అరివేముల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానో పాధ్యాయుడుగా పనిచేస్తూ పదవీవిరమణ చేసిన పాపేసంపంతులు ఉద్యోగవిరమణ సన్మాన కార్యక్రమం జరిగినది.ఈసందర్భంగా పాఠశాల ఇంచార్జి హెచ్ఎం సుప్రజ అధ్యక్షతన జరిగిన సభలో పలువురు మాట్లాడుతూ పాపేసంపంతులు విధుల్లో చేరినప్పటి నుండి పనిచేసిన పాఠశాలల్లో విద్యాభివృద్ధికి విశేషంగా కృషిచేసి సమయపాలన పాటించి ఆయా పాఠశాలల పరిధిలో గ్రామస్థుల అభిమానాన్ని పొందారన్నారు. అనంతరం సన్మానగ్రహీత పాలేసంపంతులు దంపతులను పూలమాలవేసి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈకార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ చంద్రమౌళీశ్వర్, సర్పంచ్ యస్.రాధారుక్మిణమ్మ,



సన్మానగ్రహీత పాపేసం పంతులు దంపతులు, యంఇఓలు జె.ప్రసాదరావు, ఆర్.కొండారెడ్డి, టి.హరిబాబు(పొన్నలురు యంఇఓ), ప్రదానోపాధ్యాయుకు యస్.కవితాప్రియ, షేక్ ఖాదరున్నిసాబేగం, సుప్రజ, ఉపాధ్యాయులు ఇండ్ల ప్రసాద్, యన్.వెంకటనారాయణ,శ్రీహరి, యస్.భారతి,వినీల, అనిల్ కుమార్, మండలంలోని పలు పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాజీ డీలర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎరిక్షన్ బాబు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చింతల గ్రహారం గ్రామానికి చెందిన మాజీ డీలర్ దండా కాశిరెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న శుక్రవారం మృతి చెందడంతో సమాచారం తెలుగుదేశం పార్టీ ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూ రి ఎరిక్షన్ బాబు మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జున రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి, రావిక్రింది సుబ్బరత్నం, చిన్న దోర్నా ల గుండా రెడ్డి, వెంగల్ రెడ్డి, బీసీ సెల్ నాయకులు కడిమెట్ల



శ్రీనివాస యాదవ్ రాంబాబు, తాతిరెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వాదుల మహాసభను జయప్రదం చేయండి: శివాజీ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఈ నెల 26 తేదీ అంబేద్కర్ వాదుల మహాసభను జయప్రదం చేయాలని రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షుడు దాసరి శివాజీ శుక్రవారం తెలిపారు. ఒంగోలులో జరుగు ఈ మహాసభ కు దళిత బహుజన మేధా వులు తరలి రావాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఇచ్చిన ఓటుని రాజ్యాధికార దిశగా వినియోగించుకొని, బడుగు బలహీన వర్గాలంతా రాజ్యాధి కార దిశగా ముందుకు వెళ్లాలని, అగ్రకుల ఆధిపత్యాలను అణిచివేయా లని, పేద బడుగు బలహీన వర్గాలకు అత్యున్నత స్థానం కల్పించాలని, విద్యా వైద్యం, పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు కేటాయించినప్పుడే అంబేద్కర్ ఆశయాలు నెరవేరుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయ కులు ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ రావినూతల ఏసుబాబు, వెంకయ్య నాయుడు, ఒంగోలు అశోక్, ఆర్.చంటి, రావినూతల గోపీచంద్ పాల్గొన్నారు.

## గిరిజనుల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: గిరిజనుల అభివృద్ధి సాధ్యమని టిడిపితోనే అని తెలుగుదేశం పార్టీ ఎర్రగొండపాలెం ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. మండలంలోని బయన్నగూడెంలో గిరి జన కుటుంబాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లమల్ల అడవి ప్రాంతంలో ఉండే గిరిజన కుటుంబాలను అభివృద్ధికి చెందాలంటే కేవలం తెలుగుదేశం ప్రభుత్వంలో అని ఆయన అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి చెందాలేదని మళ్లీ టీడీపీ ప్రభుత్వం వస్తుందని మీరు అభివృద్ధి చెందుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయ కులు బట్టు సుధాకర్ రెడ్డి, కడిమెట్ల శ్రీనివాస యాదవ్, మైనారిటీ నాయ కులు మన్సూర్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.